www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 30 ఏప్రిల్ 2024 8 పేజీలు





వైఎస్ఆర్ అన్నమయ్య

బరిలో 212 మంది

ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ

కడప, రాజంపేట పార్లమెంటు బరిలో 32 మంది

13 అసెంబ్లీ స్థానాల్లో 180 మంది



ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ఎన్నికల బరిలో నుంచి తప్పు కునేందుకు ఈ నెల 29 చివరి గడువుగా నిర్ణయించిన నేపథ్యంలో సోమవారం పలువురు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. జిల్లా ఎన్నికల అధికార యంత్రాంగం నామినేషన్ల ఉపసంహరణ, అభ్యర్థుల గుర్తుల ఖరారు చేసే ప్రక్రియను చేపట్టింది. కడప పార్లమెంట్‌కు మొత్తం 47 నామినేషన్లు దాఖలు కాగా, 20 మంది నామినేషన్లను ఉపసంహరించకున్నారు. ఎన్నికల బరిలో 14 మంది నిలిచారు. వీరిలో వైసిపి తరుపున వైఎస్ అవినాష్‌రెడ్డి, టిడిపి తరుపున చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి, కాంగ్రెస్ తరుపున వైఎస్ షర్మిల ఎన్నికల బరిలో నిలిచారు. రాజంపేట పార్లమెంట్ స్థానానికి దాఖలు చేసిన 20 నామినేషన్లలో ఇద్దరు నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. ఎన్నికల బరిలో 18 మంది బరిలో నిలిచారు. వీరిలో వైసిపి తరుపున పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, టిడిపి, జనసేన, బిజెపి కూటమి తరుపున నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ తరుపున ఎస్.కె బషీర్ నిలిచారు.

అన్నమయ్య జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలకు 70 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. రాజంపేట అసెంబ్లీకి 14 మంది నామినేషన్లు దాఖలు చేశారు. ఇద్దరు నామినేషన్లు ఉపసంహరించుకోగా, 12 మంది బరిలో నిలిచారు. రాయచోటి అసెంబ్లీకి 18 మంది నామినేషన్లు దాఖలు చేయగా ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకోగా 15 మంది బరిలో నిలిచారు. తంబళ్లపల్లి అసెంబ్లీకి 12 మంది నామినేషన్లు దాఖలు చేయగా ఒకరు నామినేషన్ ఉపసంహరించుకోగా 11 మంది బరిలో నిలిచారు. పీలేరు అసెంబ్లీకి 12 మంది, మదనపల్లి అసెంబ్లీకి 15 మంది నామినేషన్లు దాఖలు చేయగా ఏ ఒక్కరూ ఉపసంహరించుకోకపోవడం గమనార్హం. కోడూరు రిజర్వ్డ్ అసెంబ్లీకి 21 నామినేషన్లు దాఖలు చేశారు. ఆరుగురు నామినేషన్లు ఉపసంహరించు కోగా, 15 మంది ఎన్నికల బరిలో నిలిచారు.

కడప జిల్లా అసెంబ్లీ పరిధిలో 110 మంది ఎన్నికల బరిలో నిలిచారు. పులివెందుల 2లో

ఇద్దరు పిల్లలతో సహా తల్లి ఆత్మహత్య

- భర్త, అత్త, ఆడబిడ్డ వేధింపులే కారణం

- చెన్నూరులో విషాదఛాయలు






ఉమామహేశ్వరి, ధనలక్ష్మి, ఫణికుమార్ (ఫైల్ ఫొటోలు)



చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న తల్లి, కుమార్తె, కుమారుడు

ప్రజాశక్తి - వల్లూరు

వైఎస్ఆర్ జిల్లా వల్లూరులో విషాదం చోటు చేసుకుంది. కుటుంబ కలహాలతో ఓ తల్లి తన ఇద్దరు పిల్లలతో కలిసి గంగాయపల్లె సమీపంలోని ఓ చెట్టుకు ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. చెన్నూరు గ్రామంలో గొర్ల పుల్లయ్య వీధిలో నివాసముండే ఒకే కుటుం బానికి చెందిన తల్లి ఉమామహేశ్వరి(45), కుమారుడు ఫణికుమార్(18), కుమార్తె ధనలక్ష్మి (17) ఆత్మహత్య చేసుకుని మృతి చెందారు. మృతురాలు ఉమామహేశ్వరుని కడప నగరానికి సమీపంలో చలమారెడ్డిపల్లిలో ఉన్న శ్రీహరితో 2005 సంవత్సరంలో వివాహం జరిగింది.



ఉమామహేశ్వరి రాసిన సుసైడ్ నోట్

వీరికి ఒక కుమారుడు, కుమార్తె కలరు. వీరి సంసారం సజావుగా సాగుతున్న క్రమంలో తర్వాత పెళ్లైన 4 సంవత్సరాల తర్వాత తన మాట వినకుండా జీవన ఉపాధి కోసం వెళ్ళాడు. 12 సంవత్సరాల నుండి మృతురాలు ఉమామహేశ్వరి తన అన్న వద్ద చెన్నూరులో నివాసం ఉండేది. భర్త కువైట్ నుండి వచ్చిన తర్వాత నన్ను పిల్లలను తన ఇంటికి తీసుకు వెళ్ళమని అడగగా అతను నిరాకరించారు. మనస్థాపనకు గురైన ఉమామహేశ్వరి పోలీస్ స్టేషన్‌లో భర్తపై కేసు నమోదు చేసింది. వీరిద్దరిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. రెండు రోజులలో తన భార్యని ఇంటికి తీసుకువెళ్తానని పోలీస్ స్టేషన్‌లో చెప్పి శ్రీహరి వెళ్లిపోయాడు. కొన్ని 2లో

బద్వేల్ బస్తీ ఎవరిదో?

- వైసిపి, కూటమి మధ్య పోరు
- వైసిపిలో అసమ్మతి కుంపటి
- బిజెపికి ఓట్ల బదిలీ గండం
- నేను సైతం అంటున్న కాంగ్రెస్
- 1న కాశినాయనలో వైఎస్ షర్మిల ప్రచారం



డాక్టర్ సుధా (వైసిపి)



ఎన్.డి. విజయజ్యోతి (కాంగ్రెస్)



బొజ్జా రోషన్న (బిజెపి)

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

బద్వేల్ అసెంబ్లీ (రిజర్వ్డు) బరిపై ఉత్కంఠ నెలకొంది. 2024 సార్వత్రిక ఎన్నికల బరిలో వైసిపి, కూటమి తరుపున బిజెపి, కాంగ్రెస్ పార్టీలు నువ్వా నేనా అనే రీతిలో పోటీ పడుతున్నాయి. వైసిపి, కూటమి తరుపున బరిలో నిలిచి బిజెపి అభ్యర్థులకు ఇంటిపోరు తప్పడం లేదు. వైసిపి బద్వేల్ ఇన్‌ఛార్జి డి.సి గోవిందరెడ్డి కుటుంబంలో విభేదాలు నెలకొనడం, గత ఉపఎన్నిక బరిలో బిజెపి అభ్యర్థిగా నిలిచిన పనతుల సురేష్ నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతోంది.



వైసి పి, కూటమి పార్టీలకు భిన్నమైన వాతావరణంలో కాంగ్రెస్ అభ్యర్థి ఎన్.డి.విజయజ్యోతి చాపకింద నీరులా తనపని తాను చేసుకుపోతోంది. కూటమి తరుపున బరిలో నిలిచిన బిజెపి అభ్యర్థి రోశన్నకు టిడిపి, జనసేన, బిజెపి ఓట్ల బదిలీ గండం పొంచి ఉండడం ఆందోళన కలిగిస్తోంది.

బద్వేల్ అసెంబ్లీలో 2,19, 290 మంది ఓటర్లు ఉన్నారు. బద్వేల్, గోపవరం, అట్లూరు, పోరుమామిళ్ల, కలసపాడు, బి.కోడూరు కాశినాయన మండలాలు ఉన్నాయి. బద్వేల్, పోరుమామిళ్ల మండలాల్లోని అత్యధిక ఓటర్లు గెలుపోటములను నిర్ణయించే అవకాశం ఉందని చెప్పవచ్చు. ఎన్నికల బరిలో వైసిపి తరుపున 2లో

నేడు జగన్ రాక

మైదుకూరు, కలికిలో ప్రచారం

సభా ఏర్పాట్లలో వైసిపి శ్రేణులు



ప్రజాశక్తి - కడప ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం కడప, అన్నమయ్య జిల్లాలోని మైదుకూరు, కలికిరిలో పర్యటించనున్నారు. వైసిపి శ్రేణులు ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన సభ ఏర్పాట్లలో నిమగ్నమయ్యాయి. ఎన్నికల ప్రచారంలో భాగంగా రోజుకు మూడు అసెంబ్లీ ప్రాంతాల్లో పర్యటించనున్న సంగతి తెలిసిందే. మంగళవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో మైదుకూరు సభకు హాజరైన అనంతరం అన్నమయ్య జిల్లాలోని కలికిరి సభకు బయల్దేరి వెళ్లనున్నారు.

మంత్రి పదవికి నోచుకోని ప్రొద్దుటూరు 4,5లో

చెక్కు చెదరని బ్రిటిష్ కట్టడం 6లో

జిల్లాలో వాటర్ ఎమర్జెన్సీ ప్రకటించాలి 8లో

ఇద్దరు పిల్లలతో సహా..

(మొదటిపేజీ తరువాయి) రోజుల తర్వాత శ్రీహరి తన భార్య అంటే తనకి ఇష్టం లేదని కోర్టు నుండి విడాకులు నోటీసు పంపించాడు. కోర్టు హాజరైన ఉమామహేశ్వరి జడ్జి వద్ద తనకు తన భర్త కావాలని తెలపడంతో కేసు కొట్టి వేసి భార్యను తీసుకు వెళ్లాల్సిందిగా తీర్పునిచ్చారు. శ్రీహరి నిరాకరించడంతో శ్రీహరికి జైలు శిక్ష వేధించారు. బెయిల్‌పై జైలు నుండి బయటకు వచ్చిన శ్రీహరి తన భార్యను కొట్టి దుర్భాషలాడాడు. అనంతరం ఉమామహేశ్వరి తమ బిడ్డలకు తనకు జీవ నోపాధి కోసం భరణం చెల్లించాలని కోర్టును ఆశ్రయించారు. కోర్టు వారు నెలకు తనకు తన పిల్లలకు రూ.24 వేలు భరణం చెల్లించాలని తీర్పునిచ్చారు. ఈ తీర్పును సవాలు చేస్తూ శ్రీహరి హైకోర్టుకు వెళ్లి నా దగ్గర ఎటువంటి డబ్బులు గానీ ఆస్తి గాని లేదని తెలిపి కేసు ఫైల్ చేసి వచ్చారు. ఈ కేసును హైకోర్టు వారు కడప కోర్టుకు బదిలీ చేయగా అక్కడ మళ్లీ జడ్జి నెలకు రూ.18 వేలు ఇవ్వవలసిందిగా తీర్పునిచ్చారు. ఎనిమిది సంవత్సరాల నుండి ఈ కేసులు తిరుగుతూ తన అన్న వద్ద డబ్బులు తీసుకుని ఖర్చు పెట్టేవారు. తనకు కట్నంగా ఇచ్చిన రూ.2.50 లక్షలు, 25 తులాల బంగారు ఇవ్వవలసిందిగా కోరింది. భార్యపై కక్ష పెంచుకున్న శ్రీహరి భార్యను కొట్టడం దూషించాడు. మనస్తాపానికి గురైన ఉమామహేశ్వరి జీవితంపై విరక్తి కలిగిన ఈ నెల 27వ తేదీ సాయంత్రం ఇంట్లో వాళ్లతో గుడికి వెళ్లి వస్తామని చెప్పి బయటకు వెళ్ళింది. తర్వాత రాత్రి 11 గంటలకు ఆత్మహత్య చేసుకున్నట్టు వాయిస్ మెసేజ్ రికార్డు చేసి తన అన్న రాజేంద్రప్రసాద్‌కు పంపి మొబైల్ స్విచ్ ఆఫ్ చేసింది. మరుసటి రోజు ఉదయం మెసేజ్ చూసుకున్న రాజేంద్రప్రసాద్ భయానికి గురై తన చెల్లికి ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఫోన్ సిగ్నల్ దొరకనందువలన చెన్నూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. మృతురాలు పంపిన వాయిస్ మెసేజ్‌లో తను రైలు కిందపడి చనిపోతానని తన చావు కారణం భర్త శ్రీహరి, అత్త సరస్వతి, ఆడపడుచు శశికళ, మరో వ్యక్తి లక్ష్మీపతి కారణమని సూసైడ్ మెసేజ్ పెట్టింది. ఆధారంగా తన అన్న రాజేంద్రప్రసాద్ ఇచ్చిన కంప్లైంట్ ఆధారంగా పోలీసులు ఉమామహేశ్వరి ఫోన్ సిగ్నల్ ట్రాప్ చేయగా గంగాయపల్లి బోరెడ్డిపల్లి మధ్యలో ఫోన్ సిగ్నల్ చూపించింది. పశువులను తోలుకెళ్ళిన రైతు చూసి పోలీసులకు సమాచారం అందజేశారు. హుటా హుటిన వల్లూరు ఎస్ఐ వెంకట్ రమణ సంఘటన స్థలానికి చేరుకొని మృతులను పరిశీలించి గ్రామస్తులకు, చెన్నూరు పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందజేశారు. దీనిపై కడప డిఎస్‌పి షరీఫ్ ను వివరణ అడగగా ముగ్గురుది సూసైడ్ నోట్, వాయిస్ మెసేజ్ ఆధారంగా ఆత్మహత్య అని కేసు నమోదు చేశామన్నారు

బరిలో 212 మంది..

(మొదటిపేజీ తరువాయి) అసెంబ్లీకి 30 మంది నామినేషన్లు దాఖలు చేసుకున్నారు. ముగ్గురు నామినేషన్లు ఉపసంహరించుకోగా 27 మంది బరిలో నిలిచారు. జమ్మలమడుగు అసెంబ్లీకి 24 మంది నామినేషన్లు దాఖలు చేశారు. తొమ్మిది మంది నామినేషన్లను ఉపసంహరించుకోగా 15 మంది బరిలో నిలిచారు. మైదుకూరు అసెంబ్లీకి 23 నామినేషన్లు దాఖలు చేశారు. ఎనిమిది మంది నామినేషన్లు ఉపసంహరించుకోగా 15 మంది ఎన్నికల బరిలో నిలిచారు. ప్రొద్దుటూరులో 21 నామినేషన్లు దాఖలు చేయగా, ఆరుగురు నామినేషన్లు ఉపసంహరించుకోగా 15 మంది ఎన్నికల బరిలో నిలిచారు. కడప అసెంబ్లీకి 59 నామినేషన్లు దాఖలు కాగా, 32 తిరస్కరణ, ఒకటి ఉపసంహరణ కావడంతో 13 మంది బరిలో నిలిచారు. కమలాపురం అసెంబ్లీకి 35 నామినేషన్లు దాఖలు కాగా, 24 తిరస్కరణ, ఉపసంహరణ అనంతరం 11 మంది బరిలో నిలిచారు. బద్వేల్ అసెంబ్లీకి 38 నామినేషన్లు దాఖలు చేయగా 14 తిరస్కరణ, నలుగురు ఉపసంహరణ కావడంతో 14 మంది బరిలో నిలిచారు. అభ్యర్థులకు ఎన్నికల గుర్తు ఖరారు చేసిన అనంతరం సార్వ త్రిక ఎన్నికల సమరాంగణం వేడెక్కనుంది.

ప్రజల్లో కాంగ్రెస్‌కు ఆదరణ

ప్రజాశక్తి-గోపవరం

రోజురోజుకూ కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని బద్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎన్.డి. విజయజ్యోతి పేర్కొన్నారు. బద్వేల్ పట్టణంలోని మైదుకూరు రోడ్డులో అంగళ్ళ వద్ద వెంకటయ్య నగర్‌లో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేయాలని బద్వేల్ నియోజకవర్గం లో అభివృద్ధి జరగాలంటే ఒక్కసారి తనకు అవకాశం కల్పించాలని కోరారు. ఎంపీ స్థానానికి పోటీ చేస్తున్న వైఎస్ షర్మిలకు ఓటు వేయాలని ఆమె కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రుణమాఫీ రూ. 2 లక్షలు మహిళలకు ప్రతినెలా రూ. 8,333 ఇస్తుందన్నారు. రూ. 500 గ్యాస్ సిలిండర్, వృద్ధులు, వితంతువులకు రూ. 4 వేలు, వికలాంగులకు రూ. 6 వేల పెన్షన్ ఇస్తామన్నారు. కార్యక్రమంలో బద్వేలు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అచ్యుత రాజు, రఘు రామిరెడ్డి , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

రైతాంగాన్ని నిరాశపరిచిన వైసిపి మేనిఫెస్టో

ప్రజాశక్తి-కడప అర్బన్

రైతాంగం తీవ్రమైన సంక్షోభం ఎదుర్కొంటున్న తరుణంలో దాని నుంచి వారిని రక్షించేలా వైసిపి ఎన్నికల మేనిఫెస్టో లేదని, రుణమాఫీ చేస్తారని ఎంతో ఆశతో ఎదురుచూసిన అన్నదాతలను నిరాశపరిచిందని ఏపి రైతు సంఘం కడప జిల్లా కార్యదర్శి బి.దస్తగిరిరెడ్డి అన్నారు. సోమవారం రైతు సంఘం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో ఉందని తెలిపారు. ప్రతి రైతు కుటుంబంపై రూ.2.45 లక్షల పైగా అప్పు ఉందని చెప్పారు. రైతుల ఆత్మహత్యల్లో మన రాష్ట్రం మూడో స్థానంలో ఉందని పేర్కొన్నారు. అప్పుల ఊబిలో నుంచి రైతాంగాన్ని రక్షించడానికి ఎలాంటి చర్యలు మేనిఫెస్టోలో పొందపరచలేదని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఇవ్వబోయే పెట్టుబడి సాయం రూ.13,500 నుంచి రూ.16 వేల వరకు పెంచినట్లు ప్రకటించారని చెప్పారు. ఇందులో వైసిపి ప్రభుత్వం ఇచ్చేది కేవలం రూ.7,500 కలుపుకుంటే రూ.10వేలు మాత్రమే అవుతుందని వివరించారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి తీసుకునే చర్యల్లో స్పష్టత లేదని పేర్కొన్నారు. పంట కాలువల ప్రస్తావన లేదని చెప్పారు. కరువు, తుఫాను వల్ల గతేడాది ఆహార ఉద్యాన వాణిజ్య పంటలు దెబ్బతిని నష్టపోయాయని తెలిపారు. రైతాంగానికి ప్రకటించిన రూ .1300 కోట్ల పెట్టుబడి రాయితీ ఇంతవరకు ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాల, ఆధారిత పరిశ్రమలను ప్రోత్సాహం ఇచ్చేలా మేనిఫెస్టో లేదని పేర్కొన్నారు. గిట్టుబాటు ధరలకు చట్టబద్ధత కల్పించే అంశం దీంట్లో ప్రస్తావన లేదన్నారు. మేనిఫెస్టోను పరిశీలిస్తే రైతాంగానికి ఉపయోగపడే అంశాలలో స్పష్టత లేకపోవడం చాలా బాధాకరమని చెప్పారు. రైతాంగానికి అనుకూలమైన మేనిఫెస్టో ప్రకటించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గోపాలకృష్ణయ్య పాల్గొన్నారు.

రాజన్న రాజ్యం కోసం కాంగ్రెస్‌కు ఓటేయాలి

ప్రజాశక్తి - కడప

రాజన్న రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అఫ్జల్‌ఖాన్ తనయుడు రషీద్ ఖాన్ పేర్కొన్నారు. సోమవారం కడప అసెంబ్లీ నియోజకవర్గంలోని 37వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అఫ్జల్ ఖాన్‌కు, ఎంపీ అభ్యర్థి అయిన వైఎస్. షర్మిలకు మీ అమూల్యమైన ఓట్లు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇది ఎంతో నిర్ణయాత్మక సమయం అని అన్నారు. రాజన్న రాజ్యం తిరిగి రావాలన్నా పేదలకు అండగా నిలబడే నాయకుడు ఉండాలన్నా హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువ నాయకులు, పాల్గొన్నారు.

కడప అర్బన్ : కాంగ్రెస్ కడప ఎంపి అభ్యర్థి వై.ఎస్.షర్మిలా, ఎంఎల్ఎ అభ్యర్థి అఫ్జల్‌ఖాన్‌ను గెలిపించాలని ఆ పార్టీ నాయకులు, పీస్ స్కూల్ డైరెక్టర్ సయ్యద్ గౌస్‌పీర్ కోరారు. సోమవారం నగరంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ, పేద కుటుంబానికి ఏడాదికి లక్ష రూపాయలు, పెన్షన్లు రూ. 4,రూ. 6వేలు ఇస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర రాజధాని నిర్మాణానికి కాంగ్రెస్‌పార్టీని గెలిపించాలని కోరారు.

వైవీయూ బిటెక్, ఎంసిఎ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - కడప అర్బన్

యోగి వేమన విశ్వవిద్యాలయం ప్రొద్దుటూరు వైఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాల బిటెక్, ఎంసిఎ పరీక్ష ఫలితాలను విసి ప్రొఫెసర్ చింతా సుధాకర్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ ఎన్. ఈశ్వర్ రెడ్డితో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించిన సివిల్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్, మెకానికల్ ఇంజినీరింగ్ బిటెక్ ఫస్ట్ ఇయర్ ఫస్ట్ సెమిస్టర్ పరీక్షల్లో 46.34 శాతం మంది ఉత్తీర్ణులయ్యారని వివరించారు. సెకండ్ ఇయర్ మొదటి సెమిస్టర్ లో 53.47 శాతం మంది పాసయ్యారన్నారు. సెకండియర్ ఫస్ట్ సెమిస్టర్ (ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టం) విధానంలోని సివిల్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, మెకానికల్, మెటలర్జీ మెటీరియల్ సైన్స్ టెక్నాలజీ లో 60.74 శాతం మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. పీజీకి సంబంధించి ఎంసిఎ మూడో సెమిస్టర్ పరీక్షల్లో 74.51 శాతం మంది ఉత్తీర్ణులయ్యారని వివరించారు. సకాలంలో ఫలితాలు విడుదల చేసిన పరీక్షల విభాగాన్ని అభినందించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ ఎన్వీ గంగిరెడ్డి, పరీక్షల నియంత్రణ సహాయ అధికారి డాక్టర్ కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బద్వేల్ బస్తీ ఎవరిది?..

(మొదటిపేజీ తరువాయి) సిట్టింగ్ ఎమ్మెల్యే డాక్టర్ సుధ, టిడిపి, జనసేన, బిజెపి కూటమి తరుపున బిజెపి అభ్యర్థిగా రోశన్న, కాంగ్రెస్ తరుపున ఎన్.డి.విజయజ్యోతి నిలిచారు. వీరందరూ తనదైన శైలిలో ఎన్నికల ప్రచారాలను ప్రచారం సాగిస్తున్నారు.

ప్రధాన పార్టీలకు అసంతృప్తుల బెడద

బద్వేల్ వైసిపి ఇన్‌ఛార్జి డి.సి.గోవిందరెడ్డి కుటుంబంలో ఏడాదిన్నర కిందటి నుంచి పెద్దఎత్తున విభేదాలు నెలకొనడం వైసిపి శ్రేణుల్లో ఆందోళన నెలకొంది. గోవిందరెడ్డి బలపరిచిన అభ్యర్థిని ఓడిస్తామని ఏడాది నుంచి అసమ్మతి గ్రూపు హెచ్చరిస్తూనే వస్తోంది. ఏడాది కిందట ముఖ్యమంత్రి జగన్ సలహాదారు సజ్జల దగ్గర వందలాది మంది స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో కలిసి అసమ్మతి గ్రూపు పెరేడ్ నిర్వహించింది. అనంతరం పలుమార్లు వైసిపి ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి రాజీ ప్రయత్నాలు చేయడం అందరికీ తెలిసిందే. ప్రస్తుతానికి గుంభనంగా ఉన్నప్పటికీ ఎప్పుడైనా బుడగ పేలే అవకాశం ఉందనే వాదన వినిపిస్తోంది. టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి రోశన్న టికెట్లు ప్రకటన వెలువడే వరకు టిడిపి అభ్యర్థిగా ప్రచారం చేసుకుని, ఇటీవల బిజెపి అభ్యర్థిగా తెరపైకి రావడం చర్చనీ యాంశంగా మారింది. రెండేళ్ల కిందటి ఉప ఎన్నిక బరిలో నిలిచిన బిజెపి అభ్యర్థి పనతల సురేష్ నుంచి వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు.

కాంగ్రెస్ ప్రచారజోరు

కాంగ్రెస్ అభ్యర్థి ఎన్.డి.విజయజ్యోతి ఇంటింటి ప్రచారం జోరుగా సాగుతోంది. ఇంటింటికీ వెళ్లి ఓటర్లు కలిసి ఓట్లు అభ్యర్థిస్తున్నారు. 2014 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి తరుపు పోటీ చేసి ఐదు వేల స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. గత ఉప ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి మూడు వేలకు పైగా ఓట్లు సాధించడం అందరి దృష్టిని ఆకర్షించింది.

షర్మిల ప్రచారం ఊపునిచ్చేనా

మే ఒకటి నుంచి పిసిసి అధ్యక్షులు షర్మిల కాశినాయన మండలంలో ఇంటింటి ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. కడప పార్లమెంట్ బరిలో పిసిసి అధ్యక్షులు షర్మిల నిలిచిన నేపథ్యంలో బద్వేల్ రిజర్వ్ అసెంబ్లీ స్థానం నుంచి పెద్దఎత్తున ఓటింగ్ వచ్చే అవకాశం ఉందనే అంచనాలు ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో షర్మిల జిల్లాలోనే మకాం వేయనున్నారు. మైనార్టీ క్రిస్టియన్ ఓటర్లు ఎక్కువ సంఖ్యలో ఉన్న బద్వేల్, పోరుమామిళ్ల పట్టణాలపై ప్రధానంగా దృష్టి సారించే అవకాశం ఉంది. బద్వేల్ కాంగ్రెస్ అభ్యర్థి విజయజ్యోతికి నియోజకవర్గ ప్రజలతో ఉన్న సన్నిహిత సంబంధాలను కలిగి ఉండడం, షర్మిల ఎన్నికల ప్రచారం సాగించడం వంటి సానుకూలతలు నేపథ్యం కాంగ్రెస్ పార్టీకి గణనీయంగా లాభించే అవకాశం ఉందనే వాదన వినిపిస్తోంది.

హోరాహోరీ పోరు!

బద్వేల్ అసెంబ్లీ పరిధిలో వైసిపి అభ్యర్థికి అట్లూరు, గోపవరం, కాశినాయన, టిడిపికి పోరుమామిళ్ల, బద్వేల్ మండలాలు మండలాలు ఆధిక్యత కొనసాగుతోంది. వీటికి భిన్నంగా ఫిఫ్టీఫిఫ్టీ కలసపాడు, బి.కోడూరు మండలాలు సమాదరిస్తుండడం గమనార్హం. బద్వేల్, పోరుమామిళ్ల మండలాల్లో మైనార్టీ ఓటర్లు గణనీయమైన సంఖ్యలో ఉన్న కార ణంగా కాంగ్రెస్, వైసిపి చీల్చుకునే అవకాశం ఉందనే వాదన వినిపిస్తోంది. 2014 సాధారణ ఎన్నికల్లో వైసిపికి 44 వేల ఓట్ల మెజార్టీ, గత ఉపఎన్నికలో సెంటిమెంట్ కోణం దాగిన నేపథ్యంలో వైసిపి అభ్యర్థికి 95 వేల ఓట్ల అసాధారణ మెజార్టీ లభించింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో అనుకూల, వ్యతిరేక పవనాలు వీయని నేపథ్యంలో క్లిష్టమైన పోటీ నెలకొనే అవకాశాలు ఉన్నాయనే వాదన వినిపిస్తోంది. సహజంగా వైసిపి, టిడిపి పార్టీల మధ్య ప్రధానంగా పోటీ నెలకొనడం తెలిసిందే. ప్రస్తుత పొత్తుల నేపథ్యంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి తోపాటు కాంగ్రెస్ అభ్యర్థి సైతం పోటీ పడుతున్న పరిస్థితి కనిపిస్తోంది.

ఓట్ల బదిలీ జరిగేనా!

టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఓట్లు బిజెపి అభ్యర్థి రోశన్నకు బదిలీ కావడంపై సందేహం నెలకొంది. మూడు నుంచి గరిష్టంగా ఐదు శాతం వరకు ఓట్ల బదిలీ సమస్య ఎదుర్కొనే పరిస్థితి ఉందనే విశ్లేషణలు ఉన్నాయి. రాష్ట్రంలోనూ, బద్వేల్‌లోనూ సానుభూతి పవనాలు వీచే పరిస్థితులు కనిపించని వాతావరణంలో మూడు శాతానికి మించి ఓట్లు బదిలీ కాని పక్షంలో వ్యతిరేక ఫలితాలు వచ్చే అవకాశం ఉందనే వాదన వినిపిస్తోంది. కాంగ్రెస్ అభ్యర్థి విజయజ్యోతి సైతం నువ్వా నేనా అనే రీతిలో పోటీ పడుతుండడం విస్మరించడానికి అవకాశం లేని పరిస్థితి నెలకొంది.

మానసిక వికాసానికే వేసవి వినోదం

ప్రజాశక్తి -కడప అర్బన్

మానసిక వికాసానికి వేసవి వినోదం ఎంతగానో ఉపయోగపడుతుందని జెవివి రాష్ట్ర కోశాధికారి రాజశేఖర్ రాహుల్ పేర్కొన్నారు. సోమవారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో బాలబాలికలకు కో-పరేటివ్ కాలనీ హ్యాపీ కిడ్స్ స్కూల్‌లో వైవీయూ ప్రొఫెసర్ సునీత శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల్లో ఉన్నటువంటి ఆసక్తిని గుర్తించి వారికి ఇలాంటి శిబిరం ద్వారా వారిలో ఉన్న సృజనాత్మకతను పెంపొందించడానికి, మానసిక వికాసానికి ఉపయోగపడతాయని అన్నారు. జన విజ్ఞాన వేదిక సైన్స్ ప్రచారంతో పాటు ప్రజల్లో ఉన్న మూఢ విశ్వాసాలని తొలగించి విద్యార్థుల్లో ధైర్యాన్ని నింపే ఇలాంటి కార్యక్రమాలు చేపడుతుందని పేర్కొన్నారు. ఈ శిబిరంలో పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొని చైతన్యవంతులు కావాలని ఆకాంక్షించారు. శిబిరంలో జన విజ్ఞాన వేదిక నాయకుడు బాలబయన్న పిల్లలకి మ్యాజిక్ చేసి చూపటంతో పాటు పిల్లలతో కూడా మ్యాజిక్‌లో ఉన్న మెలకువలని నేర్పించారు. జిల్లా, రాష్ట్ర నాయకులు షామీర్ బాష, దేవదత్తం, కిరణ్ కుమార్ పిల్లల పాటలు పాడి అలరించారు. సమతా విభాగం నాయకులు సునీత ,సరస్వతి మాట్లాడుతూ పిల్లలకి ఆటలు పాటలతో పాటు కథలను కూడా నేర్పిస్తామని తెలిపారు. పిల్లల్లో ఉన్న భయాన్ని పోగొట్టి ధైర్యంగా ఎదగడానికి శిబిరాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. క్రాఫ్ట్ మాస్టర్లు రంగనాయకులు, చంద్ర పిల్లలకి చక్కగా ఓరిగామి శిక్షణ ఇస్తామని చెప్పారు. క్రమశిక్షణగా పిల్లలు శిక్షణ శిబిరంలో పాల్గొనాలని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, జే వి వి నాయకులు శివరాం, మధుసూదన్, శ్రీనివాసులు, విజయ్ పాల్గొన్నారు.

మహిళలకు ఆపన్న హస్తం 'వన్ స్టాప్ సెంటర్'

- జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్

ప్రజాశక్తి - కడప

ఆపదలో ఉన్న మహిళలకు ఆపన్న హస్తం వన్‌స్టాప్ సెంటర్ (సఖి) అని, ఒకే చోట అనేక సేవలు లభిస్తాయని, ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్ అన్నారు. సోమవారం జడ్జి రిమ్స్ ఆవరణలోని వన్ స్టాప్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆపదలో ఉన్న మహిళలు వన్ స్టాప్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఒకే చోట అనేక సేవలు లభిస్తాయని తెలిపారు. అక్కడున్న రిజిస్టర్లను పరిశీలించారు. వన్ స్టాప్ సెంటర్లో అత్యవసర స్పందన, చట్టపరమైన సలహాలు, పోలీస్ సాయం, మానసిక సలహాలు, వీడియో కాన్ఫరెన్స్, వైద్య సహాయం, తాత్కాలిక ఆశ్రయం లాంటి సేవలు ఉంటాయని తెలిపారు. గృహహింస, అత్యాచారాలు, లైంగిక వేధింపులు, యాసిడ్ దాడులు, మహిళల అక్రమ రవాణా, బాలలపై లైంగిక వేధింపులు , బాల్య వివాహాలు, కిడ్నాప్‌లు , సైబర్ నేరాలు, వరకట్న వేధింపులు , వరకట్న మరణాలు వంటి సందర్భాలలో మహిళలు సంప్రదించవచ్చు అని తెలిపారు. ఉచిత న్యాయ సహాయం, లీగల్ సర్వీసెస్ అథారిటీ చట్టం గురించి వివరించారు. గౌరవ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ నేషనల్ టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్ 15100, మహిళలకు 181 ఉమెన్ హెల్ప్ లైన్, 1098 చైల్డ్ హెల్ప్ లైన్, 100 పోలీస్ హెల్ప్ లైన్ మొదలగు టోల్ ఫ్రీ నెంబర్ లపై అవగాహన కలిగి ఉండాలి అని సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడప వారిని సంప్రదించవచ్చు అన్నారు. కార్యక్రమంలో వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అశ్విని, సిబ్బంది పాల్గొన్నారు.

విస్తృతంగా పార్టీల ప్రచారాలు

- టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్‌బాషా

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

రాష్ట్రంలో అభివృద్ధి చేసే ప్రభుత్వం కావాలో అరాచకం చేసే ప్రభుత్వం కావాలో ప్రజలు నిర్ణయించుకోవాలని మదనపల్లె నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్‌బాషా పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పెద్దమాదిగపల్లె, ఉప్పరపల్లె, దేవళం కురవపల్లె, కొత్తపల్లి, బోడిబండవారిపల్లె, తురకపల్లె, నిమ్మనపల్లెలో మండల టిడిపి, జనసేన, బిజెపి పార్టీ శ్రేణులు చేపట్టిన ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చిన్నబాబు, రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్‌లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ టిడిపికి ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. అభివృద్ధికి చిహ్నమైన టిడిపి, చంద్రన్న ప్రభుత్వం కావాలో, అరాచకంతో తాండవమాడుతున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కావాలో ప్రజలు నిర్ణయించుకోవలసిన సమయం ఆసన్నమైందని తెలిపారు. రాజకీయ అనుభవజ్ఞుడైన చంద్రబాబును తన పరిపాలనలో ప్రపంచ దేశాలకు తలమాణికంగా నిలుస్తున్న హైటెక్ సిటిని నిర్మించారని అన్నారు. టిడిపికి ఓటు వేసి, గెలిపించి, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని అన్నారు. ప్రజల జీవితాలు అస్తవ్యస్తమయ్యాయని, ఉద్యోగాలు లేక నిరుద్యోగులు అల్లాడుతున్నారని వివరించారు. టిడిపి అధికారంలోకి రాగానే మొట్టమొదటగా మదనపల్లెను జిల్లాగా ప్రకటిస్తామని, మదనపల్లె పరిసర ప్రాంతాలను అనుసంధానం చేస్తూ రోడ్డు సౌకర్యాలను మెరుగుపరుస్తామని అన్నారు. చిరకాల కోరికగా ఉన్న మదనపల్లి-నిమ్మనపల్లి డబుల్ రోడ్డు పనులను వేగంగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు. వైసిపి నాయకులు చెప్పే మోసపూరిత మాటలు మరోసారి నమ్మవద్దని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఉన్న సమయంలో ఆయన చేసిన అభివృద్ధి నేటికీ మన కళ్లెదుట కనిపిస్తుందని అటువంటి వ్యక్తిని ఎంపీగా మరోసారి గెలిపించుకుంటే రాజంపేట పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు పెడుతుందని అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో షాజహాన్‌బాషా

ఎన్‌డిఎ అభ్యర్థులను గెలిపిస్తాం

రామాపురం: త్వరలో జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, కూటమి ఎంపీ అభ్యర్థి నల్లారికిరణ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకానాథ్‌రెడ్డి కార్యకర్తలకు సూచించారు. రామాపురంలోని ద్వారకనాథ్‌రెడ్డి స్వగృహంలో సోమవారం టిడిపి నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ ఆత్మీయ సమావేశానికి నల్లగుట్టపల్లి కసిరెడ్డిగారిపల్లి, గువ్వలచెరువు, రాచపల్లి, చిట్లూరు, హసనాపురం గ్రామాల నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. యువతకు విద్య, ఉద్యోగాలు, రాష్ట్ర అభివృద్ధి, పింఛన్లు పలు రకాల సంక్షేమం పథకాలు, విద్యార్థుల భవిష్యత్తు కావాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితే అన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయి అన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలలో ప్రజలు టిడిపి వైపు ముగ్గు చూపుతున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎస్.అంజనారెడ్డి, రామచంద్రారెడ్డి, సూరం శివారెడ్డి, శంకరయ్య, దేరెంగుల శ్రీనివాసులు, సిలేకాంపల్లి శివారెడ్డి, గోవిందరెడ్డి పాల్గొన్నారు.

అవినీతి రహిత పాలనే వైసిపి లక్ష్యం

ప్రజాశక్తి-రామసముద్రం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అవినీతి రహిత పాలనే లక్ష్యంగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముందుకు వెళ్తున్నారని సింగల్ విండో అధ్యక్షులు కేశవరెడ్డి, వైస్ ఎంపిపి రమణారెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మదనపల్లి నియోజకవర్గ వైసిపి అభ్యర్థి నిసార్ అహ్మద్ మండలంలోని మూగవాడి, కుదురుచీమనపల్లి పంచాయతీలలో ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాలని అన్నారు. జగనన్న ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం అందించేలా ఉందన్నారు. రామసముద్రం మండల అభివృద్ధికి నిత్యం కృషి చేసిన ఎంపీ మిథున్‌రెడ్డి కి , మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి కుసుమకుమారి, సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి, రత్నమ్మ, బాబు స్వామి, ఎంపిటిసి శైలజ, రాధారెడ్డి, సీనియర్ నాయకులు జయరాంరెడ్డి, ఆంజి రెడ్డి, కృష్ణప్ప, గంగప్ప, తిమ్మయ్య పాల్గొన్నారు.

చంద్రబాబు హామీలను ప్రజలు నమ్మరు

పుల్లంపేట : మండల పరిధిలోని జాగువారిపల్లి పంచాయతీ దళితవాడ, అరుంధతివాడ, ప్రకాష్ నగర్ కాలనీ, చెర్లోపల్లి, అరుం దళితవాడ గ్రామాలలో నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, ఎంపిపి ముద్దా బాబుల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొల్లంగంగిరెడ్డి , ఎంపిపి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలు నమ్మడం లేదని రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో కూడా వైఎస్ జగన్మోహన్ రెడ్డి రెండవసారి ముఖ్యమంత్రి కావడం తథ్యమని అన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టోను గడపగడపకు అందించారు. సార్వత్రిక ఎన్నికల్లో రాజంపేట పార్లమెంటు అభ్యర్థిగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని, రైల్వేకూడూరు అసెంబ్లీ అభ్యర్థిగా కొరముట్ల శ్రీనివాసులును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి యూత్ లీడర్ ముద్దా రామసుబ్బారెడ్డి, పుల్లంపేట సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులురెడ్డి, జడ్‌పిటిసి గీతారామనాదం, కన్వీనర్ ముస్తాక్, వైస్ ఎంపిపి జైశంకర్‌నాయుడు, సుదర్శన్ రెడ్డి, రంగారెడ్డి, విజయ్ కుమార్‌రెడ్డి, ఎంపిటిసి పార్థసారథి, సర్పంచ్ చెంగయ్య, జంగయ్య, బికె.మణి పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో వైసిపి నాయకులు

మందా శ్రీనుతో 'సుగవాసి' భేటీ

రాజంపేట అర్బన్ : టిడిపి సీనియర్ నాయకులు, ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులుతో సోమవారం టీడీపీ రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాల సుబ్రహ్మణ్యం భేటీ అయ్యారు. మహిళలు హారతి పట్టి సుగవాసిని పూలమాల, శాలువాతో మందా శీను ఘనంగా సన్మానించారు. తాను ఎన్నటికీ టిడిపి విధేయుడినేనని, ఈ ఎన్నికల్లో దళిత ఓటు బ్యాంకు పక్కకు పోకుండా కూటమి అభ్యర్థి సుగవాసిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు డిఆర్ఎల్ మణి, గీతాంజలి విద్యా సంస్థల అధినేత ఎస్. వి.రమణ పాల్గొన్నారు.

రాయచోటిని అభివృద్ధి చేసుకుందాం

ప్రజాశక్తి-రామాపురం

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపికి గెలిపించుకొని రాయచోటిని అభివృద్ధి చేసుకుందామని మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని కసిరెడ్డిగారిపల్లె, గువ్వలచెరువు పంచాయతీలలో సోమవారం ముమ్మ రంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతమైన రాయచోటిని జిల్లా కేంద్రంగా చేసుకొని అభివృద్ధి వైపు నడిపిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంతరెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డిలను మరొకసారి గెలిపించుకొని ముందుకు సాగుదామని కోరారు. అనంతరం కలవకుండవాళ్ళపల్లి, వడ్డేపల్లి, సుగాలిబిడికి, సూర్యనారాయణపురం, కొత్తపల్లి దళితవాడ, గువ్వలచెరువు దళితవాడలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆయన వెంట మండల రైతు సలహా మండలి చైర్మన్ పెద్దిరెడ్డి, నాయకులు రేఖం నారాయణ, కసిరెడ్డిగారి పల్లి ఎంపిటిసి తులసి, ఉపసర్పంచ్ శివయ్య, మాజీ సర్పంచ్ ఆర్లసుబ్బయ్య, రఘు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత వడుగులకు విశేష స్పందన

ప్రజాశక్తి-కలికిరి

ఉచిత వడుగులు కార్యక్రమానికి విశేష స్పందన లభించినట్లు మహబూబ్ క్రషర్ స్టోన్ యజమాని ఎస్.షఫీ ఉల్లా తెలిపారు. సోమవారం మండలంలోని పల్లవోలు పంచాయతీ గడి కస్పాలోని మదీనా మసీద్ ఆవరణంలో ముస్లిం మైనార్టీ పిల్లలకు ఉచిత వడుగులు కార్యక్రమాన్ని డాక్టర్ అబ్దుల్‌రజాక్, అబ్దుల్‌అజీజ్ ఆధ్వర్యంలో ఆయన ఉచితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుండి ముస్లిం పిల్లలు 115 మంది కార్యక్రమానికి హాజరై వడుగులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిల్లలకి మందులు, గోధుమపిండి, నెయ్యి, బెల్లం, రాగి పిండి మొదలైన బలవత్కర ఆహారాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్.మస్తాన్, ఎస్ఆర్.రహంతుల్లా, జుబేర్ పాల్గొన్నారు.

మదనపల్లె ఎన్నికల సమన్వయకర్తగా చమర్తి సురేష్‌రాజు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

టిడిపి అధ్యక్షులు చంద్ర బాబు ఆదేశానుసారం రాజంపేట మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చమర్తి సురేష్‌రాజును మదనపల్లె ఎన్నికల సమన్వయకర్తగా రాష్ట్ర అధ్యక్షులు కింజారాపు అచ్చెన్నాయుడు నియమించారు. ఈ సందర్భంగా సురేష్ రాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఎన్నికల సమన్వయకర్తగా నియమించినందుకు చంద్రబాబుకు, నారా లోకేష్, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, జోన్-4 ఇన్‌ఛార్జి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజులకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన విధులను సక్రమంగా నెరవేర్చి ఎన్‌డిఎ కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తానని తెలిపారు.

అరాచక పాలనకు చరమగీతం పాడుదాం

రాయచోటి : రాష్ట్రంలో జగన్ ప్రభుత్వంలో అరాచక పాలనకు అంతం పలుకుదామని రాయలసీమ కన్వీనర్ రంగయ్య పేర్కొన్నారు.సోమవారం స్థానిక అంబేద్కర్ ఫ్లెక్సీ వద్ద సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిర్వహించారు. ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడుతూ జగన్ అరాచక పాలనకు చరమగీతం పాడాలని తెలిపారు. దళితుల అభివృద్ధిని ముప్పై సంవత్సరాల వెనక్కి తీసుకుని వెళ్లి అభివృద్ధికి దూరం చేయాలని ఆలోచనలో జగన్ ఉన్నారని అన్నారు. ఈ విషయాన్ని ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ ప్రజలు గమనించాలని తెలిపారు. రాష్ట్రన్ని అప్పుల కుప్పగా మార్చి సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్న జగన్ ప్రభుత్వానికి సమాధి కట్టడానికి ప్రతీ ఓటరు నడుం బిగించాలని తెలిపారు. దళిత ఓట్లతో అందలం ఎక్కి దళితుల అవమానలను హత్యలను చవి చూసిన వైసిపికి ఓటమి రుచి చూపిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రటరీ చిరంజీవి, జిల్లా అధ్యక్షులు మల్లేష్, ఉపాధ్యక్షులు పరమేష్, మని పాల్గొన్నారు.

సిఎం సభకు గట్టి బందోబస్తు

కలికిరి : ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మంగళవారం నిర్వహించే సభకు భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సిఐ ఆర్ మోహన్ తెలిపారు. మంగళవారం కలికిరి క్రాస్ రోడ్లో నిర్వహించనున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సభకు ఎస్‌పి కృష్ణారావు ఆదేశాల మేరకు డిఎస్‌పి మహబూబ్ బాషా ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కలికిరి క్రాస్ రోడ్‌లో జరుగుతున్న సభను దృష్టిలో పెట్టుకొని మదనపల్లి నుండి వచ్చే వాహనాలను వాయల్పాడు, మెడికుర్తి మీదుగా పీలేరు, తిరుపతికి, పుంగనూరు సోమల నుంచి వచ్చే వాహనాలను కలికిరి బస్టాండ్ సమీపంలో ఉండే ఎస్‌సి కాలనీ దారి నుండి నగిరిపల్లి, సిఆర్‌పిఎఫ్ రోడ్డు మీదుగా కలకడ రాయచోటికి, పీలేరు నుంచి వచ్చే వాహనాలు మేడికుర్తి మీదుగా మదనపల్లికి వెళ్లాలని సూచించారు. వాహనదారులు ముందస్తు జాగ్రత్తగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని కోరారు.

క్రైం కార్నర్

కర్ణాటక మద్యం స్వాధీనం

ప్రజాశక్తి-బి.కొత్తకోట

కర్ణాటక మద్యంతోపాటు కారును బి.కొత్తకోట పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.సోమవారం నగర పంచాయతీ పరిధిలో బి.కొత్తకోట -ములకలచెరువు రోడ్డు మల్లెల క్రాస్ వద్ద ఇఒపిఆర్‌డి జి.అశ్విని ఫ్లైయింగ్ స్క్వాడ్ టీం ఒక టాటా టిగో వాహనాలను నిలిపి తనిఖీ చేయగా అందులో కర్ణాటక మద్యం ప్యాకెట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఓల్డ్ టావరెంట్ చీర్స్ విస్కీ కంపెనీకి చెందిన 180 ఎం.ఎల్ 38, మద్యం ప్యాకెట్లు, ఓల్డ్ అడ్మిరల్ విఎస్‌ఒపి ఇండియన్ బ్రాందీ కంపెనీకి చెందిన 180 ఎం.ఎల్ 8, మద్యం ప్యాకెట్లు ఉన్నాయని తెలిపారు. డ్రైవరు పరారీలో కావడంతో కారును, మద్యం ప్యాకెట్లను ఇఒపిఆర్‌డి ఆశ్విని పోలీసు స్టేషన్‌కు అప్పగించారు. సిఐ ఉత్తర్వులు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

రసీదు లేని నగదు..

ప్రజాశక్తి-బి.కొత్తకోట

రసీదు లేని నగదును స్పెషల్ టీం స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి సోమవారం తానామిట్ట చెక్ పోస్ట్ వద్ద వాహనంలో ఎటువంటి బిల్లులు లేని డబ్బులు కెవి.ఆంజనేయులు, కె.వెంకటేష్ అనే వ్యక్తి తీసుకొని వస్తూ ఉండగా అతని వద్ద నుంచి స్టాటిక్ సరలన్స్ టీం రూ.68,120లు నగదును సీజ్ చేసిననట్లు సిఐ ఎన్.సూర్యనారాయణ ఉత్తర్వులు మేరకు తంబళ్లపల్లి ఆర్ఒకు పంపించారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి

నందలూరు : కడప-చెన్నై ప్రధాన జాతీయ రహదారిలోని నందలూరు కన్యకా చెరువు కట్టపై ఫార్ట్యూన్ వాహనం ఢీ కొనడంతో వృద్ధుడు మృతి చెందిన సంఘటన సోమవారం ఉదయం చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే హైదరాబాదు నుంచి తిరుపతికి వెళుతున్న ఫార్చునర్ కారు, పుల్లంపేట నుండి కడప కు వెళ్తున్న టీవీఎస్ 50 స్కూటర్ ను ఢీకొనడంతో స్కూటర్ పై వెళ్తున్న యాపరాల ప్రసాద్‌బాబు (60) సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. మృతుడు కడప ఆర్‌టిసి కాలనీకి చెందిన వ్యక్తిగా గుర్తించారు. సంఘటనా స్థలాన్ని ఎస్‌ఐ మహమ్మద్ అబ్దుల్ జహీర్ పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

బాలిక అదృశ్యంపై కేసు నమోదు

చిన్నమండెం: మండల పరిధిలోని చిన్నర్సుపల్లి గ్రామానికి చెందిన బుసర శేఖర్ తన కుమార్తె సుస్మిత(17) 27న శనివారం నుంచి కనిపించలేదని ఫిర్యాదు చేశారని పోలీసులు తెలిపారు. బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

IN THE COURT OF THE SECOND ADDITIONAL DISTRICT JUDGE OF MADANAPALLI
A.S.NO.179/2019

Appellants: Kala Samudram Fareeda & Another

Vs

Respondents: Bathala Raja Mohan & Others

Notice to Respondent No:11

To
Bathala Rathnamma, W/o. Sreenivasulu, R/at Vengarala Vandlapalli, H/o Nayini Cheruvupalli, Mulakala Cheruvu Mandal, Annamaiah Dist.

పై తెలిపిన అప్పీలు కేసు నందు మీరు రెస్పాండెంట్ నెం.1గా వున్నారు. కావున కోర్టువారు మిమ్ములను తేది 06.05.2024న పై తెలిపిన కోర్టువారి యందు నీవుగానీ, నీతరపు వకీలుగానీ హాజరు కావలెను. అని ఆర్డర్ వేసియున్నారు. అట్లు మీరు హాజరు అయి మీ అభ్యంతరములు కోర్టువారికి తెలుపని పక్షములో మిమ్ములను Exparte గా తీర్మానించబడి ఉత్తర్వులు పాలించబడును అని తెలియజే

ఇట్లు
యన్.యస్.యన్.ప్రసాద్, B.Com., L.L.B.,
లక్ష్మిప్రభ
మదనపల్లి

మహారాజశ్రీ మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
O.S.No.1270/2022

T.Keshavulu, S/o.Seshaiah, Resident of # 43/103-44, Prakash Nagar, Kadapa Town & (M), YSR (Kadapa) Dist., ...వాది

Vs

Smt. Setti Padmavathi, W/o. Murali, # H.No. C/03-215, Y.M.Palli, Kadapa, YSR District ...రెండవ ప్రతివాది

రెండవ ప్రతివాదికి దావా సమను

పై నెంబరు దావాను వాది ప్రామిసరీ నోట్ బాకీ రాబట్టుకొనుటకు గాను సిద్ధం బాబు మరియు రెండవ ప్రతివాది అయిన మీమీద పై దావాను దాఖలు చేసియున్నారు. పై దావా యందు రెండవ ప్రతివాది అయిన మీరు పైన తెలిపిన కోర్టు నందు మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల 07.05.2024వ తేది ఉదయం 10:30 గంటలకు మీరుగానీ మీ వకీలు ద్వారా గానీ ఆక్షేపణలు తెలుపుకొనవచ్చును. లేని యెడల మీ పరోక్షము నందు కోర్టువారు పైదావాను తీర్మానింతురని తెలియజేయడమైనది.

తేది : 07.05.2024

// BY ORDER OF THE COURT //
బి.భాస్కర్
వాది తరపు అడ్వకేట్, కడప

పేరు మార్పు


వై.యస్.ఆర్. కడప జిల్లా రామరాజుపల్లె యానాది కాలనీ, డోర్ నెం. 77-12లో వుండే నేను షేక్ మెహతాజ్ పాత పేరు భర్త పేరు షేక్ మహమ్మద్ అలీ ఈ పేరును (కొత్తపేరు) షేక్ షహీనగా మార్చుకొంటున్నాను. ఇక నుండి నా పేరు షేక్ షహీనాగా పిలువబడుతుంది.

కప్పదాట్లు

వైసిపిలో చేరిన మాజీ జడ్‌పిటిసి రెడ్డెప్ప

ప్రజాశక్తి-బి.కొత్తకోట

మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవి ప్రధాన అనుచరుడు మాజీ జడ్‌పిటిసి మంచి రెడ్డెప్ప మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా రెడ్డప్ప మాట్లాడుతూ పదేళ్లుగా రాజకీయాలకు దూరంగా వ్యాపారం చేసు కుంటూ జీవిస్తున్నానని అన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి వైసిపిలో చేరానని తెలిపారు. కంచి రెడ్డెప్పతోపాటు మాజీ సర్పంచ్‌లు ఇ.నాగరాజు, ఉమామహేశ్వరి, నాగరాజు, మాబాషా చేరారు.



రెడ్డెప్పను పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

సొంతగూటికి టిడిపి సీనియర్ నాయకులు

ప్రజాశక్తి-రామసముద్రం : టిడిపి మండల అధ్యక్షులు విజయకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని బోయవీధికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు రాజప్ప, గాజులనగరానికి చెందిన శంకరప్పలు సొంత గూటికి చేరారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ గౌడ్ వారిని పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ మండల పార్టీ అధ్యక్షులు నాయకత్వం పై నమ్మకంతో తాము స్వచ్ఛందంగా టిడిపిలో చేరినట్లు తెలిపారు. వైసిపిలో తమకు సముచిత స్థానం లేకపోవడంతో ఇమడలేక సొంత గూటికి చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రశాంత్ రెడ్డి, సి.వెంకటరమణ, నారేపల్లి శ్రీనివాసులు పాల్గొన్నారు.



టిడిపిలో చేరిన నాయకులు

'డూప్ బాలకృష్ణ' ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-పెద్దమండ్యం

వచ్చే నెల్లో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎన్‌డిఎ అభ్యర్థులు విజయం కోసం బాలకృష్ణ (డూప్)సోమవారం పెద్దమండ్యం మండలంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని రోడ్‌షో నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.



అభివాదం చేస్తున్న డూప్ బాలకృష్ణ

ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలగ మనిషి రక్తం పీల్చినట్లు జగన్ ప్రభుత్వం ధరలు, ఛార్జీలు, పన్నులు పెంచి ప్రజల రక్తం తాగుతున్నాడన్నారు. జగన్ తన పేరును బాదుడురెడ్డిగా మార్చుకుంటే సమంజసంగా ఉంటుందన్నారు. మద్యం, ఇసుక, సిమెంటు, పెట్రోలు, డీజిల్, నిత్యావసర వస్తువులు ధరలు పెంచడంతోపాటు ఆర్టీసీ, విద్యుత్ ఛార్జీలు ద్వారా అయిదేళ్లల్లో జగన్ ప్రభుత్వం ప్రజలపై రూ.3 లక్షల కోట్లు అదనపు భారం మోపిందన్నారు. నమ్మించి మోసగించడం జగన్‌కు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను జగన్ మోసం చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు మోసపోకుండా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీరాములును గెలిపించాలని తులసిరెడ్డి కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే జగన్ ధ్యేయం

ప్రజాశక్తి - వేంపల్లె : మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి సిఎంగా జగన్‌రెడ్డి, ఎంపిగా అవినాష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైఎస్ భారతి, సుమతమ్మ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం వేంపల్లెలోని గండి రోడ్డు, గాంధీ రోడ్డు, అమ్మలారిశాల వీధి, మెయిన్ బజార్, బిడ్డాల మిట్ట, రాఘవేంద్ర పాఠశాల వీధి, కాలేజీ రోడ్డులో వారు స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. జగన్ పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. ప్రచారంలో వైసీపీ నేత సతీష్‌కుమార్‌రెడ్డి, జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ చంద్రఓబుల్ రెడ్డి, సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, ఎంపిపి లక్ష్మి గాయత్రి, సివిల్ సప్లయ్ డైరెక్టర్ షబ్బీర్ వలి, ఎంపిటిసి భారతి, షాదీఖానా కమిటీ అధ్యక్షుడు బిఎస్ షెక్షావలి, టైల్స్ మౌల్లా, రుద్ర భాస్కర్ రెడ్డి, ఎంపిటిసి రాజ్‌కుమార్, కటిక చంద్ర శేఖర్ పాల్గొన్నారు.

22వ వార్డులో వైసిపి ప్రచారం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

స్థానిక 22 వార్డులో సోమవారం వైఎస్ ప్రమీలమ్మ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేద్దాం.. నియోజకవర్గాన్ని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకుందాం అని పిలుపునిచ్చారు. వైసిపి ప్రభుత్వంలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలను వివరించారు. ఓటర్లకు కరపత్రాలను పంపిణీ చేశారు. వైసిపి ప్రభుత్వంలో సంక్షేమ పథకాల ద్వారా అందిన లబ్ధికి సంబంధించిన వివరాలను ఆయా కుటుంబ సభ్యులకు వివరించారు. గతంలో కంటే ఎక్కువ మెజారిటీతో వైయస్ జగన్, ఎంపీ అవినాష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, జేసీసీ పట్టణ కన్వీనర్, కౌన్సిలర్ పార్థపల్లి కిషోర్, కౌన్సిలర్ భార్గవి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.



హోటల్లో దోసె వేస్తున్న వైఎస్.ప్రమీలమ్మ

వైసిపి పాలనకు రోజులు దగ్గర పడ్డాయి

ప్రజాశక్తి - చాపాడు : వైసిపి అరాచక పాలనకు రోజులు దగ్గర పడ్డాయని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. సోమవారం చాపాడులో కాంగ్రెస్ పార్టీ మైదుకూరు అసెంబ్లీ అభ్యర్థి గుండ్లకుంట శ్రీరాములుతో కలిసి

వైఎస్ కుటుంబంలో ఎన్నికల వేడి

పతుల కోసం సతులు.. అక్క కోసం చెల్లి ప్రచారం

ప్రజాశక్తి-పులివెందుల టౌన్

సార్వత్రిక ఎన్నికలు వైఎస్.రాజశేఖర్‌రెడ్డి కుటుంబంలో రాజకీయ వేడిని పుట్టిస్తున్నాయి. ముఖ్య మంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి సతీమణి వైఎస్.భారతి, కడప ఎంపీ వైఎస్.అవినాష్‌రెడ్డి సతీమణి వైఎస్. సమత, పిసిసి అధ్యక్షులు వైఎస్. షర్మిల కోసం ఆమె చెల్లెలు వైఎస్ సునీత ఇంటింటా ప్రచారంలో హోరెత్తిస్తున్నారు. ఏడడుగులే కాదు కష్టమైనా సుఖమైన మీలో సగమనేది భార్యాభర్తల బంధం. ఇప్పుడు ఇదే సూక్తి రాజకీయాల్లో కూడా కొనసాగు తోంది. ప్రధానంగా గ్రామాల్లో పర్యటిస్తూ ఎన్నికల ప్రచారంలో బిజీ బిజీగా దూసుకుపోతున్నారు. తాను కూడా మీ వెంటే అంటూ భర్త విజయం కోసం రంగంలోకి దిగారు. అక్కాచెల్లల అనుబంధం సాటి చెప్పడానికి వైఎస్ షర్మిల కోసం సునీత ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్ళీ వైసిపి పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి జగన్‌ను, కడప ఎంపీ అభ్యర్థి అవినాష్‌ను గెలిపించాలని వారి సతీమణులు ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. న్యాయం గెలవాలన్న షర్మిలను గెలిపిం చాలని సునీత ఇంటింటా ప్రచారం చేస్తున్నారు. వైఎస్ఆర్ నిజమైన వారసులు షర్మిలనేనని ఆమెకు ఓటు వేసి గెలిపిస్తే ఆయన చేపట్టిన పథకాలు మళ్లీ అమలు అవుతాయని సునీత ప్రచారంలో ఓటర్లను అభ్యర్థిస్తుంది. జగన్ చెప్పిందే చేస్తాడు, అవినాష్ ప్రజలకు అందుబాటులో ఉంటాడంటూ భారతి, సమత ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.



వైఎస్.భారతి



వైఎస్.సమత




వైఎస్.సునీత



మంత్రి పదవికి నోచుకోని ప్రొద్దుటూరు

ప్రొద్దుటూరు అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పాటై 72 సంవత్సరాలు దాటినా, ఇప్పటి వరకూ ఈ నియోజకవర్గ ఎమ్మెల్యేలెవ్వరికీ మంత్రి పదవి దక్కలేదు. వైఎస్ఆర్ ఉమ్మడి జిల్లాలో ప్రొద్దుటూరు, రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గాలకు తప్ప, మిగతా అన్ని నియోజకవర్గాలకు రాష్ట్ర మంత్రి వర్గంలో స్థానం లభించింది. వరుసగా ఐదుసార్లు గెలిచి, జిల్లాలో సీనియర్ నాయకుడైన నంద్యాల వరదరాజులరెడ్డికి 2004లో వైఎస్.రాజశేఖరరెడ్డి ప్రభుత్వంలో మంత్రి పదవి ఖాయం అనుకున్నప్పటికీ, చివరి క్షణంలో అవకాశం దక్కకుండా పోయింది. 1985, 1989, 1994, 1999, 2004 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రొద్దుటూరు నుంచి వరదరాజులరెడ్డి ఓటమనేది లేకుండా వరుసగా విజయం సాధిస్తూ వచ్చారు. ఆ తర్వాత 2009, 2014లో ఆయన ఓడిపోయారు. వరదరాజులరెడ్డిలా వరుసగా ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైనవారెవ్వరూ జిల్లాలోలేరు. మొదటి నుంచి వైఎస్ఆర్‌కు ముఖ్య అనుచరుడుగా వుంటూవచ్చిన వరదరాజులరెడ్డికి 2004లో రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి కాగానే ఆయన మంత్రి వర్గంలో స్థానం ఖాయమని అందరూ అనుకున్నారు. అయితే జిల్లా నుంచి మంత్రి పదవి కోసం పోటీ ఎక్కువ కావడంతో, ముఖ్యమంత్రి సొంత జిల్లా నుంచి ఎవ్వరినీ మంత్రి వర్గంలోకి తీసుకోలేదు. ఇప్పటి వరకూ జిల్లా నుంచి 19 మంది రాష్ట్ర మంత్రులుగానూ, ఇద్దరు కేంద్ర మంత్రులుగానూ పనిచేశారు. జిల్లా నుంచి పి.పార్థసారధి, సాయిప్రతాప్ కేంద్ర మంత్రులుగానూ, పి.కోటిరెడ్డి, పి.బసిరెడ్డి, డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి, బి.వీరారెడ్డి, పి.శివారెడ్డి, ఆర్.రాజగోపాల్‌రెడ్డి, బి.రత్నాసభాపతి, ఎస్.రామమునిరెడ్డి, సి.రామచంద్రయ్య, డాక్టర్ డి.ఎల్.రవీంద్రారెడ్డి, డాక్టర్ ఎం.వి.మైసురారెడ్డి, డాక్టర్ ఎస్.ఎ.ఖలీల్‌బాష, అహమ్మదుల్లా, పి.బ్రహ్మయ్య, పి.రామ సుబ్బారెడ్డి, ఎస్.సరస్వతి, వైఎస్.వివేకానందరెడ్డి, ఆదినారాయణరెడ్డి, అంజాద్‌బాషా రాష్ట్ర మంత్రులుగా పదవులు పొందారు.


1952లో దేశవ్యాప్తంగా తొలి సార్వత్రిక ఎన్నికలు జరిగే సమయానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటు కాలేదు. శ్రీకాకుళం జిల్లా నుంచి కర్నూల్ జిల్లా వరకు వున్న ప్రాంతమంతా సంయుక్త మదరాసు రాష్ట్రంలో భాగంగా వుండేది. కర్నాటక, మహారాష్ట్రలలోని కొన్ని ప్రాంతాలతో కలిసి, తెలంగాణా అంతా హైదరాబాద్ రాష్ట్రంలో భాగంగా వుండేది. కడప జిల్లా అప్పుడు ఉమ్మడి మదరాసు రాష్ట్రంలో భాగంగా వుండేది. 1952 ఎన్నికల్లో ఆంధ్రలో కమ్యూనిస్ట్ పార్టీకి మెజార్టీ స్థానాలు లభించాయి. అయితే కాంగ్రెస్ పార్టీ, కృషికార్‌లోక్ పార్టీ, కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీల మద్దతుతో ఆంధ్రరాష్ట్రం మొదటి ముఖ్యమంత్రిగా టంగుటూరి ప్రకాశం పంతులు అయ్యారు. ఆయన మంత్రి వర్గంలో అప్పటి కడప ఎమ్మెల్యే కె.కోటిరెడ్డి పనిచేశారు. ఆంధ్ర రాష్ట్రం మొదటి మంత్రి వర్గలోనే కడప జిల్లా నుంచి ప్రాతినిధ్యం లభించింది. ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడ్డాక నీలం



సంజీవరెడ్డి మొదటి ముఖ్యమంత్రి అయ్యారు. 1956-60 వరకు నీలం సంజీవరెడ్డి, 1960-62 వరకు దామోదరం సంజీవయ్య, 1962-64 వరకు మళ్ళీ నీలం సంజీవరెడ్డి, 1964-71 వరకు కాసు బ్రహ్మానందరెడ్డిలు ముఖ్యమంత్రులుగా పనిచేశారు. వీరి ప్రభుత్వాలలో కడప జిల్లాకు మంత్రి పదవి దక్కలేదు. 1971-73 వరకు పి.వి.నరసింహరావు, 1973-78 వరకు జలగం వెంగళరావు, 1978-80 వరకు డాక్టర్ మర్రిచెన్నారెడ్డి, 1980-82 వరకు టంగుటూరి అంజయ్య, 1982లో ఏడు నెలలపాటూ భవనం వెంకట్రామ్‌రెడ్డి, 1982-83 వరకు కోట్ల విజయబాస్కరరెడ్డిలు ముఖ్యమంత్రులుగా పనిచేశారు. 1971-73 వరకు పి.వి.నరసింహారావు మంత్రివర్గంలో అప్పటి పులివెందుల ఎమ్మెల్యే పి.బసిరెడ్డి, లక్కిరెడ్డిపల్లె ఎమ్మెల్యే ఆర్.రాజగోపాలరెడ్డి మంత్రులుగా పనిచేశారు. బసిరెడ్డి జలగం వెంగళరావు మంత్రి వర్గంలో కూడా పనిచేశారు. టంగుటూరి అంజయ్య, భవనం వెంకట్రామ్‌రెడ్డి, కోట్ల విజయబాస్కరరెడ్డిల మంత్రి వర్గంలో డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి మంత్రిగా పనిచేశారు. 1983 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది. ఎన్.టి.రామారావు ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన మంత్రి వర్గంలో అప్పటి కడప ఎమ్మెల్యే ఎస్.రామమునిరెడ్డి మంత్రిగా పనిచేశారు. 1984లో నాదెండ్ల భాస్కరరావు నెలరోజులపాటూ ముఖ్యమంత్రిగా పనిచేశారు. నాదెండ్ల మంత్రివర్గంలో కూడా రామమునిరెడ్డి మంత్రిగా పనిచేశారు. 1985 ఎన్నికల్లో గెలిచి ఎన్.టి.రామారావు మళ్ళీ ముఖ్యమంత్రి అయ్యారు. రామారావు మంత్రివర్గంలో 1985-89 మధ్య కాలంలో అప్పటి రాజంపేట ఎమ్మెల్యే బి.రత్నసభాపతి, కడప ఎమ్మెల్యే సి.రామచంద్రయ్య, జమ్మలమడుగు ఎమ్మెల్యే పి.శివారెడ్డి, లక్కిరెడ్డిపల్లె ఎమ్మెల్యే ఆర్.రాజగోపాలరెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే బి.వీరారెడ్డిలు మంత్రులుగా పనిచేశారు. 1989 ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. 1989-90లో డాక్టర్ మర్రి చెన్నారెడ్డి, 1990-92లో ఎన్.జనార్ధనరెడ్డి, 1992-94లో కె.విజయబాస్కరరెడ్డిలు ముఖ్యమంత్రులుగా పనిచేశారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మంత్రి వర్గంలో కడప జిల్లాకు స్థానం దక్కలేదు. జనార్ధనరెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి మంత్రివర్గంలో అప్పటి మైదుకూరు ఎమ్మెల్యే డాక్టర్ డి.ఎల్.రవీంద్రారెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే డాక్టర్ ఎం.వి.మైసూరారెడ్డిలు మంత్రులుగా పనిచేశారు. 1994 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో ఎన్.టి.రామారావు ముఖ్యమంత్రి అయ్యారు. రామారావు మంత్రి వర్గంలో అప్పటి జమ్మలమడుగు ఎమ్మెల్యే పి.రామసుబ్బారెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే పి.బ్రహ్మయ్యలకు మంత్రి పదవులు దక్కాయి. 1995లో తెలుగుదేశం పార్టీలో తిరుగుబాటు జరిగి, ఎన్.టి.రామారావును దించి, ఎన్.చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయ్యారు. చంద్రబాబునాయుడు మంత్రి వర్గంలో అప్పటి బద్వేల్ ఎమ్మెల్యే బి.వీరారెడ్డి, కడప ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఎ.ఖలీల్‌బాషాలు మంత్రి పదవులు పొందారు. 1999 ఎన్నికల్లో మళ్ళీ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో ఎన్.చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన మంత్రివర్గంలో అప్పటి కోడూరు ఎమ్మెల్యే ఎస్.సరస్వతి, జమ్మలమడుగు ఎమ్మెల్యే పి.రామసుబ్బారెడ్డిలకు స్థానం దక్కింది. 2004 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో, మొట్టమొదటిసారిగా కడప జిల్లాకు చెందిన డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. కడప జిల్లా నుంచి రాజశేఖరరెడ్డి ఎవ్వరినీ మంత్రి వర్గంలోకి తీసుకోలేదు. 2009లో మళ్లీ కడప జిల్లా నుంచి రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా ఎన్నికయ్యారు. అప్పుడు కూడా జిల్లా నుంచి ఇతరులెవ్వరికీ అవకాశం ఇవ్వలేదు. రాజశేఖర్‌రెడ్డి హఠాత్మరణం తర్వాత రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి మంత్రి వర్గంలో వైఎస్ఆర్ సోదరుడు వివేకాందనరెడ్డి మంత్రిగా పనిచేశారు. రాష్ట్ర విభజన తర్వాత 2014లో నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారు. ఆయన మంత్రి వర్గంలో జమ్మలమగుడు ఎమ్మెల్యే ఆది నారాయణరెడ్డి మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత 2019లో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారు. ఆయన మంత్రి వర్గంలో కడపకు చెందిన ఎస్‌బి.అంజాద్‌బాషా మంత్రిగా పనిచేశారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో ప్రొద్దుటూరు, రాయచోటికి మంత్రి యోగం దక్కుతుందా లేదా అనేది వేచిచూడాల్సిందే.

- ప్రజాశక్తి, కడప డెస్క్

మంత్రి పదవి దక్కని ఎమ్మెల్యేలు వీరే..



బాలనారాయణరెడ్డి | చంద్ర ఓబులరెడ్డి | ఎం.వి.రమణారెడ్డి



వరదరాజులరెడ్డి | లింగారెడ్డి | శివప్రసాద్‌రెడ్డి

నగరిమడుగు పిహెచ్‌సి వైద్యుల నిర్లక్ష్యం

ఎన్నికల కోడ్ ఉల్లంఘన - నెల రోజులు గడుస్తున్నా పట్టని అధికారులు

ప్రజాశక్తి-వాల్మీకిపురం


ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చి నెల రోజులు గడుస్తున్నా.. ఇప్పటి వరకు మండలంలోని నగరిమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అమలు కాకపోవడం గమనార్హం. పిహెచ్‌సికి ఉన్న సిఎం జగన్మోహన్‌రెడ్డి చిత్రంతో పాటు, పిహెచ్‌సి ప్రారంభోత్సవ శిలా ఫలకం దర్శనమిస్తుండడంతో సర్వత్రా విమర్శలు చోటు చేసుకొంటున్నాయి. నెల రోజులు గడుస్తున్నా అధికారులు, ఉన్నతాధికారులు ఏ మాత్రం పట్టించుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. తనిఖీ అధికారులు నిద్రమత్తులో ఉండడం.. ఎన్నికల కోడ్ అమలులో జాప్యం వహిస్తున్న వారిపై జిల్లా ఎన్నికల అధికారి చర్యలు చేపట్టకపోవడంపై ప్రజలు మండి పడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఎన్నికల కోడ్ అమలు చేయని వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



పిహెచ్‌సిపై సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఫొటోతో ఉన్న బోర్డు

తూతూ మంత్రంగా తనిఖీలు


శుక్రవారం ఓ జిల్లా అధికారి నగరిమడుగు పిహెచ్‌సిని తనిఖీ చేశారు. పిహెచ్‌సిలో ఎన్నికల కోడ్ అమలు చేయకపోయినా ఆమె ఏ మాత్రం పట్టించుకోకుండా వెళ్లిపోవడంపై గ్రామస్తులు మండిపడుతున్నారు. ఏదో వచ్చామా.. తూతూమంత్రంగా తనిఖీలు చేశామా అని తప్ప ఏమాత్రం పట్టించుకోరని ప్రజలు ఆరోపిస్తున్నారు.



ముసుగులేని శిలాఫలకం

బరిలో అభ్యర్థులు వీరే..

ఎంపీ అభ్యర్థులు..



వైఎస్.అవినాష్‌రెడ్డి కడప (వైసిపి)	సి.భూపేష్‌రెడ్డి కడప (టిడిపి)	వైఎస్.షర్మిల కడప (కాంగ్రెస్)	పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి రాజంపేట (వైసిపి)	ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి రాజంపేట (బిజెపి)	ఎస్.కె.బాషిద్ రాజంపేట (కాంగ్రెస్)

ఎమ్మెల్యే అభ్యర్థులు..




వైఎస్.జగన్ పులివెందుల(వైసిపి)	బి.టెక్ రవి పులివెందుల (టిడిపి)	ధృవకుమార్‌రెడ్డి పులివెందుల (కాంగ్రెస్)	ఎస్‌బి.అంజాద్‌బాషా కడప (వైసిపి)	ఆర్.మాధవి కడప (టిడిపి)	అఫ్జల్‌ఖాన్ కడప (కాంగ్రెస్)



ఎం.సుధీర్‌రెడ్డి జమ్మలమడుగు (వైసిపి)	సి.ఆదినారాయణరెడ్డి జమ్మలమడుగు (బిజెపి)	బ్రహ్మానందరెడ్డి జమ్మలమడుగు (కాంగ్రెస్)	పి.రవీంద్రనాథ్‌రెడ్డి కమలాపురం(వైసిపి)	పుత్తా చైతన్యరెడ్డి కమలాపురం (టిడిపి)	జి.చంద్ర కమలాపురం (సిపిఐ)



డాక్టర్ సుధా బద్వేల్ (వైసిపి)	ఎన్.డి.విజయజ్యోతి బద్వేల్ (కాంగ్రెస్)	బొజ్జా రోషన్న బద్వేల్ (బిజెపి)	ఎస్.రఘురామిరెడ్డి మైదుకూరు(వైసిపి)	పుట్టా సుధాకర్‌యాదవ్ మైదుకూరు (టిడిపి)	జి.శ్రీరాములు మైదుకూరు (కాంగ్రెస్)



ఆర్.శివప్రసాద్‌రెడ్డి ప్రొద్దుటూరు (వైసిపి)	ఎన్.వరదరాజులరెడ్డి ప్రొద్దుటూరు (టిడిపి)	పూల మహమ్మద్ నజీర్ ప్రొద్దుటూరు (కాంగ్రెస్)	జి.శ్రీకాంత్‌రెడ్డి రాయచోటి(వైసిపి)	ఎం.రామ్‌ప్రసాద్‌రెడ్డి రాయచోటి (టిడిపి)	అల్లాబకాస్ రాయచోటి (కాంగ్రెస్)



ఆకేపాటి అమర్‌నాథరెడ్డి రాజంపేట (వైసిపి)	సుగవాసి బాలసుబ్రమణ్యం రాజంపేట (టిడిపి)	బొక్కె విశ్వనాథనాయక్ రాజంపేట (సిపిఐ)	కొరముట్ల శ్రీనివాసులు రైల్వేకోడూరు (వైసిపి)	గోశాలదేవి రైల్వేకోడూరు(కాంగ్రెస్)	అరవ శ్రీధర్ రైల్వేకోడూరు(జనసేన)



నిస్సార్ అహ్మద్ మదనపల్లె (వైసిపి)	షాజహాన్‌బాషా మదనపల్లె (టిడిపి)	మల్లెల పవన్‌కుమార్‌రెడ్డి మదనపల్లె (కాంగ్రెస్)	చింతల రామచంద్రారెడ్డి పీలేరు (వైసిపి)	ఎన్.కిషోర్‌కుమార్‌రెడ్డి పీలేరు (టిడిపి)	సోమేష్‌కుమార్‌రెడ్డి పీలేరు (కాంగ్రెస్)



ద్వారకనాథ్‌రెడ్డి తంబళ్లపల్లె (వైసిపి)	డి.జయచంద్రారెడ్డి తంబళ్లపల్లె (టిడిపి)	చంద్రశేఖర్‌రెడ్డి తంబళ్లపల్లె(కాంగ్రెస్)

కాంగ్రెస్‌కు ఓటు వేసి న్యాయాన్ని గెలిపించండి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్ : కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి న్యాయాన్ని గెలిపించాలని ఎన్నికల ప్రచారంలో వైఎస్ వివేకా కూతురు వైయస్ సునీత కోరారు. సోమవారం స్థానిక రోటరీపురం, రిజిస్టర్ ఆఫీస్ తదితర ప్రాంతాల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కడప లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థిగా వైయస్ షర్మిలను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో శివప్రకాష్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న వైఎస్.సునీత



ప్రజలతో మాట్లాడుతున్న ఎస్పి సిద్ధార్థ్ కౌశల్

ప్రశాంత వాతావరణంలో పోలింగ్

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

మేనెల 13న జరగబోయే ఎన్నికలకు సంబంధించి పులివెందుల మున్సిపల్ సవాభవనంలో సోమవారం ఎస్పీ సిద్ధార్థ కౌశల్ పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై చర్చించారు. అనంతరం పులివెందుల మండల పరిధిలోని నల్లపురెడ్డిపల్లి గ్రామ పోలింగ్ కేంద్రాన్ని ఎస్పి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వేచ్ఛాయుత వాతావరణంలో పోలింగ్ జరుగుతుందన్నారు. ప్రజల స్వేచ్ఛగా ఓటు వేసుకోవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ వినోద్ కుమార్, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిఎస్పి యశ్వంత్

ముద్దనూరు : ప్రజలు తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా వినియోగించుకోవచ్చని డిఎస్పీ యశ్వంత్ తెలిపారు. మండలంలోని ఫ్యాక్షన్ గ్రామమైన చింతకుంటలో సోమవారం డిఎస్పీ ఆధ్వర్యంలో సార్వత్రిక ఎన్నికలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రజలు సంయమనం పాటించాలన్నారు. చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదన్నారు. ఓటర్లను భయభ్రాంతులు, ప్రలోభాలకు గురి చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సజావుగా నిర్వహిం చేందుకు ప్రజలు, నాయకులు సహకరించాలని కోరారు. ఫ్యాక్షన్ వీడి ప్రశాంతంగా ఉండాలన్నారు. ఫ్యాక్షన్ వల్ల కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయన్నారు. కార్యక్ర మంలో ట్రైనీ డిఎస్పీ శ్రీకాంత్, సిఐ దస్తగిరి, సిబ్బంది పాల్గొన్నారు.

ఒక్క అవకాశం కల్పిస్తే అభివృద్ధి చేస్తా

ప్రజాశక్తి - చాపాడు

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మైదుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనకు అవకాశం కల్పిస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు. సోమ వారం మండల పరిధిలోని విశ్వనాథపురం గ్రామంలో ఇం టింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షుడు అన్నవరం సుధాకర్‌రెడ్డి, టిడిపి నాయకులు కార్తిక్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, కిరణ్‌కుమార్ రెడ్డి, సుదర్శన్, నాయబ్, సుబ్బారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దువ్వూరు : మండలంలోని సంగటి తిమ్మాయపలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం టిడిపి అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం చేశారు. రాబోయే తమ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. తనకు ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు,



ప్రచారంలో పుట్టా సుధాకర్ యాదవ్

చెక్కు చెదరని బ్రిటీష్ కట్టడం



కెసి కెనాల్ బంగ్లా



ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉన్న భవనాలు

ప్రజాశక్తి - చాపాడు

వందేళ్ల క్రితం నిర్మించిన కెసి కెనాల్ బంగ్లా నేటికీ చెక్కు చెదరలేదు. కెసి కాలువ అధికారుల కోసం బ్రిటిష్ వారు నిర్మించిన బంగ్లా ఇప్పటికీ ఏమాత్రం దెబ్బ తినకుండా ఉంది. 1895-1905 మధ్య కాలంలో కెసి రవాణా కాలువను వ్యవ సాయ సాగు నీటి కాలువగా బ్రిటిష్ వారు మార్పు చేశారు. కాలు వకు సంబంధించిన సిబ్బంది, అధికారులు ఉండేందుకు వీలుగా చాపాడు మండల పరిధిలోని అయ్యవారిపల్లె సమీపంలో రెండు పెద్ద భవనాలను నిర్మించారు. వీటిని కెసి బంగ్లా అని పిలు స్తారు. చాలా సంవత్సరాలుగా ఇవి నిరుపయోగంగా ఉన్నాయి. విశాలమైన గదులతోపాటు ఆరు బయట విశాలమైన స్థలం, ఆహ్లాదకరమైన వాతావరణం అక్కడ నెలకొంది. చాలా కాలంగా బంగ్లా నిరుపయోగంగా ఉండడంతో ఆవరణం అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారింది. ఈ భవనాలకు చిన్నపాటి మరమ్మతులు చేస్తే వాడుకలోకి వస్తాయి. ప్రభుత్వ కార్యాల యాలు, పాఠశాలలు, సిబ్బందికి ఉపయో గించు కోవచ్చు. కెసి కెనాల్‌కు సంబంధించిన ఆస్తులు కావడంతో వాటిని మండల స్థాయి అధికారులు పట్టించుకోవడం లేదు. జిల్లా స్థాయి అధికా రులు ఈ బంగ్లా ప్రదేశాన్ని పరిశీలించి భవనాలను ఉపయో గం లోకి తీసుకువస్తే ఉపయోగకరంగా ఉంటుంది. ఈ ప్రాం తంలో చెట్లు ఎక్కువగా ఉండడంతో వేసవిలో పిల్లలు ఆటలు ఆడు కుంటూ ఉంటారు. ఈ ప్రాంత పశువులు సేద తీరుతుంటాయి.

ఎమ్మెల్యేగా గెలిపిస్తే సమస్యలు పరిష్కరిస్తా



హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న ధృవకుమార్‌రెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే సమస్యలు లేకుండా చేసేందుకు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి ధృవకుమార్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం వేంపల్లె ఆర్ఎంఎస్ వీధిలో ఆయన ఇంటింటి ప్రచా రం చేశారు. ఈ సందర్భంగా ధృవకుమార్‌రెడ్డి మాట్లా డుతూ దశాబ్దాలుగా మురుగు కాలువలు పరిస్థితి అధ్వానంగా ఉంద న్నారు. ఒక సారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే మీ రుణం తీర్చుకొంటానని చెప్పారు. ఎక్కడ చూసిన గొంగళి అక్కడే అన్న చందంగా డ్రయినేజీ వ్యవస్థ ఉందన్నారు. మురికినీరు రోడ్లపై నిల్వలు ఉండడంతో దోమలు విపరీతంగా పెరిగి పోతు న్నాయన్నారు. పాలక పక్ష నాయకులు పట్టించుకోక పోవడం దారుణమని అన్నారు. కాంగ్రెసు పార్టీ పట్ల ప్రజల్లో మంచి స్పందన వస్తున్నట్లు తెలిపారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి నిజమైన రాజకీయ వారసులు ఎవరైనా ఉన్నారంటే కాంగ్రెస్ జెండా మోసే వాళ్లేనని అన్నారు. కడప ఎంపీగా షర్మిలను, ఎమ్మెల్యేగా తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో చక్రాయపేట మండల అధ్యక్షుడు రామాం జనేయరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు బీగాల రామకృష్ణ, నాగరాజా, ఖాసీం, రవికుమార్, మదార్, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని గెలిపించండి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

స్వాతంత్ర్యం రాకముందు నుండి దేశ సౌభాగ్యానికి పాటుపడుతున్న కాంగ్రెస్ పార్టీని ఈ సార్వత్రిక ఎన్నికల్లో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నజీర్ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఆయన ఈశ్వరరెడ్డి నగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే



ఇంటంటి ప్రచారంలో నజీర్

ఎనిమిది సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. కడప ఎంపీ అభ్యర్థి షర్మిలను, ప్రొద్దుటూరు ఎమ్మెల్యేగా తనను హస్తం గుర్తుపై ఓట్లు వేసి వేయించి గెలిపించాలని నజీర్ అభ్యర్థించారు. కార్యక్రమంలో సూర్యవంశీ యాదవ్, రామాంజనేయులు, లాజం పాల్గొన్నారు.

ఇండియా వేదిక గెలుపునకు కృషి చేయాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

రాష్ట్రంలో ఇండియా వేదిక గెలుపునకు కృషి చేయాలని జమ్మలమడుగు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాముల బ్రహ్మానందరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం జమ్మలమడుగు, మైలవరం, పెద్దముడియం మండలాలలో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రాభివృద్ధి, ప్రత్యేకహోదా, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ కావాలంటే రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. ఆ మేరకు జమ్మలమడుగు ఎమ్మెల్యేగా తనను, కడప ఎంపీగా షర్మిలను గెలిపించాలని ఆయన కోరారు. కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

బ్యాంకుల ద్వారా పింఛన్ పంపిణీ దుర్మార్గం

రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ములపాకు ప్రతాప్‌రెడ్డి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు(పుట్టపర్తి సర్కిల్)

బ్యాంకుల ద్వారా పింఛన్‌ల పంపిణీ దుర్మార్గమని, ప్రభుత్వం పునరాలోచన చేయాలని రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ములపాకు ప్రతాప్ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. లబ్ధిదారులు బ్యాంకులకు పోయినా వారికి చదువు రాదని, బ్యాంకర్లు సంతకం పెట్టాలని అడుగుతారన్నారు. సంతకానికి వేరొక వ్యక్తి ష్యూరిటీ ఉండాలని చెబుతారని ఆయన పేర్కొన్నారు. పింఛన్లు ఇంటి వద్దనే పంపిణీ చేయాలన్నారు. దీనిపై ప్రభుత్వం పునరాలోచించాలని ఆయన సూచించారు.

ఆకట్టుకోని వైసిపి మేనిఫెస్టో

- టిడిపి అధికార ప్రతినిధి పి.మునిశేఖర్‌రెడ్డి

ప్రజాశక్తి - చాపాడు



వైసిపి విడుదల చేసిన మేనిఫెస్టో ప్రజలను ఆకట్టుకోలేదని టిడిపి అధికార ప్రతినిధి పి.మునిశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ వైసిపి మేనిఫెస్టోలో ప్రజలకు, రైతులకు ఎక్కడ కూడా మేలు జరిగేలా లేదన్నారు. 2019 మేనిఫెస్టో అంటే బైబిల్, ఖురాన్, భగవద్గీతగా భావిస్తున్నాను అని చెప్పి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన మరుక్షణమే హామీలు మరిచార న్నారు. మద్యపానం నిషేధం, పోల వరం ప్రాజెక్టు, ప్రత్యేకహెూదా, నిరుద్యోగులకు ప్రతి జనవరిలో ఉద్యోగం నోటిఫికేషన్ వంటి ప్రతి విషయంలో 90శాతం హామీలు అమలు చేయడంలో విఫలం అయ్యారని తెలిపారు. పరిపాలన చేతగాక రాష్ట్రానికి అదనంగా వచ్చే వనరులను సద్వినియోగం చేసుకోవడంలో విఫలమై దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అప్పుల రాష్ట్రంగా మారిందన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా ప్రజలు ఆలోచన చేయాలన్నారు.

38 మంది వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మండల పరిధిలోని పలు గ్రామాల వాలంటీర్లు 38మంది రాజీనామా చేసినట్లు ఎంపీడీవో సల్మాన్‌రాజ్ తెలిపారు. సింహాద్రిపురం, గురజాల, బలపనూరు గ్రామాల వాలంటీర్లు సోమవారం తమ వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఆ మేరకు వారు రాజీనామా పత్రాలను అందజేశారన్నారు.

పులివెందుల అసెంబ్లీ బరిలో 27 మంది

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

మే 13న సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఉపసంహరణ గడువు సోమవారంతో ముగిసింది. పులివెందుల అసెంబ్లీ స్థానానికి 33 మంది నామినేషన్లు దాఖలు చేయగా, ఇందులో మూడు నామి నేషన్ తిరస్కరణకు గురయ్యాయి. ముగ్గురు ఉపసంహరణ చేసుకోవడంతో ప్రస్తుతం 27 మంది బరిలో ఉన్నారు.

శంకరాపురంలో వరద, భూపేష్‌రెడ్డి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

మండల పరిధిలోని పెద్దశెట్టిపల్లె పంచాయితీ శంకరాపురంలో తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి, కడప ఎంపీ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వరదరాజులరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలనను తరిమికొట్టి సైకిల్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. వైసిపి పాలనలో ప్రజలపై భారాలు మోపారని తెలిపారు. టిడిపి అధికారంలోకి వస్తే రాష్ట్రాభివృద్ధి చెందుతుందని వారు ప్రజలకు వివరించారు. తమను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు నంద్యాల కొండారెడ్డి, మాజీ ఎమ్మెల్సీలు బచ్చల పుల్లయ్య, చదిపిరాళ్ల నారాయణరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జబీబుల్లా, కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, చదిపిరాళ్ల వేణుగోపాల్ రెడ్డి, స్థానిక నాయకులు మార్కెటు యార్డు మాజీ చైర్మన్ రామిరెడ్డి, మారుతీ ప్రసాద్ రెడ్డి, మండల కన్వీనర్ బోడేల బాబుల్ రెడ్డి, ధనిరెడ్డి ప్రసాద్ రెడ్డి, ధనిరెడ్డి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి

జమ్మలమడుగు అభివృద్ధికి ఓటేయండి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

జమ్మలమడుగు నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ ఆదినారాయణరెడ్డికి, భూపేష్‌రెడ్డికి ఓటు వేయాలని మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి కోరారు. మండల పరిధిలోని మోరగుడి గ్రామంలో మాజీ ఎమ్మెల్సీ, పట్టణంలోని 20వ వార్డులో ఎమ్మెల్యే అభ్యర్థి ఆది నారాయణరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మోరగుడిలో నారాయణరెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న భూపేష్‌రెడ్డి సైకిల్ గుర్తుకు, ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న ఆదినారాయణ రెడ్డికి కమలం గుర్తుకు ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, కర్నాటి రామంజనేయ రెడ్డి, జనసేన కో-ఆర్డినేటర్ నల్లంసెట్టి నాగార్జున, నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న బిటెక్ రవి, నాయకులు

టిడిపి పాలనలోనే అభివృద్ధి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని టిడిపి పులివెందుల శాసన సభ అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి కోరారు. తెలుగుదేశం పార్టీ పాలనలోని అభివద్ధి జరుగుతుందన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఆయన పట్టణంలోని ఇస్లాంపురం వీధిలో పర్యటించారు. బిటెక్ రవితోపాటు ఆయన సతీమణి మారెడ్డి లతారెడ్డి కూడా ప్రచారంలో పాల్గొన్నారు. వీరు ప్రతి ఇంటికి తిరుగుతూ టిడిపి సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నల్లగారి భాస్కర్‌రెడ్డి, మహబూబ్ బాషా, కాసిం వల్లి, లక్ష్మీదేవి, రమీజా పాల్గొన్నారు.

వైసిపి నుంచి టిడిపిలో చేరిక

లింగాల : లింగాల మండలం అంబకపల్లె గ్రామంలో ఉన్న వైసిపి నాయకులు టిడిపి పార్టీలో చేరారు సోమవారం పులివెందులలోని టిడిపి కార్యాలయం వద్ద ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి వీరికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు మంచి జరగాలంటే టిడిపికే సాధ్యమన్నారు. మండల కన్వీనర్ విశ్వనాథరెడ్డి, దేవిరెడ్డి సంజీవరెడ్డి పాల్గొన్నారు.

సింహాద్రిపురం : రానున్న సార్వత్రిక ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓట్లు వేయాలని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవిని గెలిపించాలని ఆయన సోదరుడు మారెడ్డి జయ భరత్ రెడ్డి కోరారు. సోమవారం మండల పరిధిలోని అంకాలమ్మ గూడూరులో టిడిపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఓటరు తమ ఓటును ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి, ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డికి వేయాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి తనయుడు డాక్టర్ రామ్‌రెడ్డి, టిడిపి మండల సీనియర్ నాయకుడు అచ్చుగుట్ట రఘునాథరెడ్డి పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

వేముల మండలం యురేనియం ప్రాజెక్ట్‌లోని ఎస్ఎంఎస్ కంపెనీ దివంగత చైర్మన్ అభయ్ సంచేటి జయంతి సందర్భంగా సోమవారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. శిబిరాన్ని ఎస్ఎంఎస్ కంపెనీ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ ఖలీల్ సౌదాగర్, ప్రాజెక్ట్ హెడ్‌డి కె.చౌదరి, డాక్టర్ వైయస్ఆర్ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీదేవి, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మల్లేశ్వరి, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ విగ్నేష్, పథాలజీ హెచ్‌ఒడి డాక్టర్ వరలక్ష్మి, రక్తనిధి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రేవతి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ప్రారంభించారు. దాదాపు 100 మందికి పైగా స్వచ్ఛందంగా రక్తదానం చేసిన ఎస్ఎంఎస్ అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. అనం తరం ఖలీల్ సౌదాగర్ మాట్లాడుతూ 18 ఏళ్ల నిండి 60 సంవ త్సరాల వయసు వరకు ఆరోగ్యంగా ఉన్న ప్రతిఒక్కరూ రక్తదానం చేయవచ్చన్నారు. ప్రతి 4 నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వల్ల గుండెపోటు, రక్తపోటు వంటివి దరిచేరవని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ వైయస్ఆర్ మెడికల్ కళాశాల ఎన్ఎస్ఎస్ డాక్టర్ రమణయ్య, డాక్టర్ కేశవ్, డాక్టర్ షరీఫ్, డాక్టర్ మేఘన, డాక్టర్ శంకర్ రెడ్డి, డాక్టర్ మహేష్, ఎస్ఎంఎస్ అసిస్టెంట్ మేనేజర్ పవన్‌కుమార్ రెడ్డి, కో-ఆర్డినేటర్ సురేష్ కుమార్ రెడ్డి, రక్తనిధి, సర్వజన ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న యురేనియం సిబ్బంది

పాములేటికి అభినందనలు


ప్రజాశక్తి - ప్రొద్దుటూరు



అవార్డులతో సాహితీవేత్తలు

సాంస్కృతిక కళా ఉత్సవాలకు ఆదరణ తగ్గిపోతున్న సమయంలో కళాకారుడు కంభం పాములేటి పట్టుదలతో ఉత్సవాలను జరపడం అభినందనీయమని పలువురు కళాకారులు కొనియాడారు. ఆదివారం రాత్రి శ్రీ కోదండరామస్వామి కళ్యాణ మండపంలో శ్రీ చౌడేశ్వరి తొమ్మిదవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. శ్రీ నటరాజ కళాక్షేత్రం చిన్నారులు చేసిన కూచిపూడి జానపద నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. వార్షికోత్సవం సందర్భంగా పల్లేటి కుల శేఖర్‌కు సాహిత్య కళారత్న, నరాల రామారెడ్డికి అలధాన కళారత్న, సాధు గోపాలకృష్ణకు సేవ కళారత్న, చదువులబాబుకు బాల సాహితీ కళారత్న అవార్డులను ప్రదానం చేసి ఘనంగా సన్మానించారు. పాములేటి ఇంతవరకు తొమ్మిది వార్షికోత్సవాలు నిర్వహించి 40 మందికి అవార్డులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త జింకా సుబ్రహ్మణ్యం, నటుడు పల్లా బాల నరసింహులు పాల్గొన్నారు.

విషాదవార్తను పంటిబిగువున బిగపట్టి : సాహితీ కార్యక్రమం జరుగుతుండగా కంభం పాములేటి ఒక్కగానొక్క కుమారుడు కంభం అరుణ్‌కుమార్ ఆదివారం రాత్రి వల్లూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు సమాచారం అందింది. కళాభిమాని అయిన పాములేటి ఈ వార్తను పంటిబిగువున బిగపట్టి కార్యక్రమానికి అంతరాయం కలుగనీయకుండా సజావుగా పూర్తి చేయడం గమనార్హం.



ఓటర్లతో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

వైసిపి ప్రభుత్వంలోనే పేదలకు న్యాయం

ప్రజాశక్తి - చక్రాయపేట

రాష్ట్రంలో వైసిపితోనే పేదలకు న్యాయం జరుగుతుందని ఆ పార్టీ మండల ఇన్‌ఛార్జి వైఎస్ కొండారెడ్డి అన్నారు. ఆయన కుమారుడు వైయస్ రాహుల్‌రెడ్డి సోమవారం చిలేకాంపల్లె, పెద్దూరు, నారపరెడ్డిగారి పల్లెలో మండల కన్వీనర్ బెల్లం ప్రవీణ్‌కుమార్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు చదివే రుక్మాంగదరెడ్డి, మాజీ విఆర్ఓ యోగేశ్వర్‌రెడ్డి, దేశాయ్ ఆదినారాయణరెడ్డి, శివారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. వారు ఓటర్లతో మాట్లాడుతూ ప్రతి ఇంటికి ప్రభుత్వం పథకం అందింటేనే ఓటు వేయండి అని అభ్యర్థించారు. నవరత్నాలు గురించి వారు ఇంటింటా వివరించారు. కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ సభాపతి నాయుడు, జడ్పిటిసి శివప్రసాద్ రెడ్డి, ఎంపీపీ మాధవి బాలకృష్ణ, సింగల్ విండో అధ్యక్షుడు శేషారెడ్డి, జెసిఎస్ కన్వీనర్ లోమడ రామాంజుల రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, సర్పంచ్ సురేష్‌కుమార్ రెడ్డి, చక్రాయపేట సచివాలయం కన్వీనర్ రామచంద్ర, కుమార్ కాల్వ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వైసిపిలోకి టిడిపి నేతలు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మండల కేంద్రమైన సింహాద్రిపురంలో టిడిపి నుంచి వైసిపిలోకి పలువురు చేరారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల ఎన్నికల ఇంచార్జ్ వీరశివారెడ్డి ఆధ్వర్యంలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలువురు స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారన్నారు. ఇటీవల మండలంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ప్రజల్లో మంచి స్పందన ఉందన్నారు. సంక్షేమ పథకాలు నేరుగా అందడం పట్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి అంగడి రాజా పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయండి

లింగాల : రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని లింగాల వైసిపి ఇన్‌ఛార్జి అభిషేక్ రెడ్డి కోరారు. సోమవారం మండల పరిధిలోని బోనాల గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్నాల్లో భాగంగా పలు పథకాలు లబ్ధిదారులకు అందాయన్నారు. మరింత అభివృద్ధి జరగాలంటే వైసిపిని మరోసారి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో కడప పార్లమెంటు సెక్రెటరీ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ లక్ష్మీదేవి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



ప్రచారంలో వైసిపి నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ఎన్.తులసిరెడ్డి

అవి నకిలీ రత్నాలు : పిసిసి

ప్రజాశక్తి - మైదుకూరు

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్న పథకాలు నకిలీ రత్నాలని కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి పేర్కొన్నారు. స్థానికంగా సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసిపి మేనిఫెస్టోలో ప్రధానమైన మద్యపాన నిషేధం అమలు చేయక పోవడంతో నకిలీ రత్నంగా మారిందన్నారు. ఆరోగ్యశ్రీ అనారోగ్యశ్రీ అయిందన్నారు. రైతు భరోసా కింద రూ.12,500 ఇస్తానని ప్రకటించి రూ.5వేలు కోత పెట్టారన్నారు. పంట మార్పిడిలా మైదుకూరు నియోజకవర్గ ప్రజలు అటు కేంద్రం ఇటు రాష్ట్రంలోనూ మార్పు కోరుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీనే మేలని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. కడప పార్లమెంట్, మైదుకూరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధిస్తారని పేర్కొన్నారు. కర్నాటకలో ఐదు, తెలంగాణాలో ఆరు గ్యారంటీ పథకాలు ప్రజల్లోకి వెళ్లడంతో అక్కడ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్ 9 గ్యారంటీ పథకాలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయని విమర్శించారు. రైతులను ఆదుకునేందుకు రూ.2 లక్షలు రుణమాఫీ ప్రకటించినట్లు తెలిపారు. సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి జి.శ్రీరాములు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న చిట్వేలి రవికుమార్

మేడేను జయప్రదం చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

కార్మిక దినోత్సవం మేడేను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్ పేర్కొన్నారు. సోమవారం రాజంపేట పట్టణంలో ఆయన మాట్లాడుతూ 138 సంవత్సరాల నుంచి సాధించుకున్న కార్మిక హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని అన్నారు. కార్మికులు 42 రోజులు పాటు సమ్మె చేస్తే కనీసం ఒక్క రూపాయి జీతం పెంచకుండా కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవ హరించడం దుర్మార్గమని అన్నారు. కార్మిక వ్యతిరేక విధా నాలకు పాల్పడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రానున్న ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. మే ఒకటవ తేదీన అంగన్వాడీ కార్యకర్తలు, విద్యుత్, మున్సిపల్, ఆటో కార్మికులు, హమాలీలు, విఆర్ఎలు స్వచ్ఛందంగా పాల్గొని కార్మిక దినోత్సవాన్ని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్ అసోసియేషన్ జిల్లా నాయకురాలు లక్ష్మీదేవి, సురేష్ పాల్గొన్నారు.

నగరిమడుగు పిహెచ్‌సిలో వైద్యులు కరువు?

- సమయపాలన పాటించని డాక్టర్లు

ప్రజాశక్తి-వాల్మీకిపురం


ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు

మండలంలోని నగరిమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు కరువవడంతో గ్రామస్తులు మండిప డుతున్నారు. ఇక్కడి వైద్యులు పిహెచ్‌సికి రారని, ఎన్నిసార్లు చెప్పినా ఎవ్వరు పట్టిం చుకోవడం లేదని ప్రజలు ఆరోపి స్తున్నారు. ఇదే పిహెచ్‌సిపై ఎన్నోసార్లు వార్తలు వచ్చినా జిల్లా అధికారులు కూడా పట్టించుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు చోటు చేసుకొంటున్నాయి. ఇక్కడి పని చేస్తున్న ఓ వైద్యురాలు పీలేరు నుంచి రావాల్సి ఉండడంతో పిహెచ్‌సికి సక్రమంగా రారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. పిహెచ్‌సికి వచ్చే రోగు లకు సిబ్బందే వైద్యం చేయాల్సిన దుస్థితి నెలకొంది. సోమ వారం వైద్యులు లేకపోవడంతో కుర్చీలు ఖాళీగా దర్శన మిస్తు న్నాయి. ఏది ఏమైనప్పటికి జిల్లా అధికారులు ఏ మాత్రం పట్టించుకోకుండా వైద్యుల తరపున ఒత్తాసు పలుకుతూ తూతూమంత్రంగా తనిఖీ చేయడం, తని ఖీలకు వచ్చే సమయంలో ముందుగా చెప్పి రావడంతో వైద్యు లకు భయం లేకుండా పోయిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. జిల్లా అధికారులు నిర్లక్ష్యం వహించకుండా చర్యలు తీసుకుంటే వైద్యుల పనితీరు బాగుంటని కోరుతున్నారు.

రాయచోటిని అభివృద్ధి చేస్తా : గడికోట శ్రీకాంత్‌రెడ్డి

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లా కేంద్రం రాయచోటిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని మాసాపేటలోని 1, 31, 34 వ వార్డులలోని కడపమెయిన్ రోడ్డు, వేంపల్లె మెయిన్ రోడ్డు, అయ్యవారప్ప పెట్రోల్ బంక్ మెయిన్ వీధులు, గంగమ్మ దేవలం వెనుక వీధులు, ఓల్డ్ ట్యాంక్ వీధి, బాట మాకులవీధి వీధులు, వరిగ రోడ్, శివాలయం వీధులలో శ్రీకాంత్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలకు మరింత సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందాలంటే మరోమారు జగన్‌ను సిఎంగా చేసుకుందామని కోరారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. వైసిపి ప్రభుత్వంతోనే ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతాయని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాషా, వైసిపి మదనపల్లె పరిశీ లకులు హాబీబుల్లా ఖాన్, ఎపిఐఐసి డైరెక్టర్ శ్రీనివాసులురెడ్డి, అమ్మాజీ, కౌన్సిలర్లు సుగవాసి పద్మావతి, ఈశ్వర్ ప్రసాద్, జిఎండి ఇమ్రాన్, జిఎండి ఇర్షాద్, కో ఆప్షన్ సభ్యుడు అయ్యవారురెడ్డి, రెడ్డెన్న, ముదిరాజ్ యువసేన జిల్లా అధ్యక్షుడు విక్కీ దేవేంద్ర పాల్గొన్నారు.

సార్వత్రిక ఎన్నికల సన్నద్ధత సంతృప్తికరం

రాష్ట్ర ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగం



సమావేశంలో మాట్లాడుతున్న వ్యయ పరిశీలకులు నీనానిగం

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లాలో ఎన్నికల సన్నద్ధత సంతృప్తికరమని, ఎన్నికల విధులలో ఉన్న సిబ్బంది పనితీరు ప్రశంసనీయమని రాష్ట్ర ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనానిగం పేర్కొన్నారు. సోమవారం స్థానిక రాయచోటి కలెక్టరేట్‌లోని స్పందన హాల్లో జాతీయ ఎన్నికల కమిషన్‌చే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాష్ట్ర ప్రత్యేక వ్యయ పరిశీలకులుగా నియమింపబడిన నీనా నిగం, సాధారణ పరిశీలకులు ఓంప్రకాష్ బంకర్, ఎన్నికల వ్యయ పరిశీలకులు రవీందర్‌కుమార్, ఎస్.జి.మూన్, వైభవ్ శుక్లలకు అన్నమయ్య జిల్లాలో సార్వత్రిక ఎన్నికల సన్నద్ధత గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నామని ఎక్కడా ఎటువంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు.ఎంసిసి, వ్యయ పర్యవేక్షణ, సమాచార సాంకేతికత, ఇవిఎంల నిర్వహణ, పోస్టల్ బ్యాలెట్‌ల నిర్వహణ, ఎంసిఎంసి తదితర అంశాలకు నోడల్ ఆఫీసర్లను కేటాయించామని వారికి వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు స్వాధీనం చేసుకున్న, విడుదల చేసిన డబ్బు, మద్యం అంశాలపై వివరించారు. అనంతరర వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాలను అనుసరించి ఎన్నికలలో పోటీ చేయబోయే ప్రతి ఒక్క అభ్యర్థికి సమాన అవకాశాలు ఉండాలని అటువంటి సమాన అవకాశాలను కలిగించడంలో ఎన్నికల సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని అన్నారు. గతంలో జరిగిన అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్ టి తదితర బృందాల నిఘా ఏర్పాట్లు బాగున్నాయని తెలిపారు. సమావేశం అనంతరం సార్వత్రిక ఎన్నికల కొరకు కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్‌ను నీనా నిగం పరిశీలించి ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు.

చంద్రబాబు మోసపూరిత హామీలు నమ్మొద్దు

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి


పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని సన్మానిస్తున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

టిడిపి అధ్యక్షులు చంద్రబాబు మోసపూరిత హామీలు నమ్మవద్దని త్వరలో జరగబోవు ఎన్నికల్లో వైసిపి సత్తా ఏమిటో చూపించాలని జెసిఎస్ కన్వీనర్లకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డిలు దిశానిర్దేశం చేశారు. సోమవారం పెద్దతిప్పసముద్రం కింగ్ ఫంక్షన్‌హాల్లో పిటియం, బి.కొత్తకోట, ములకలచెరువు మండలాల జెసిఎస్ కన్వీనర్ల సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి వైసిపి రీజనల్ కో-ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు వారాల్లో ఎన్నికలు జరుగుతున్నాయని, గత ఎన్నికల సమావేశంలో రోడ్లు బాగు చేస్తామని మాట ఇచ్చి ఆ మాట మేరకు వందలాది రోడ్లు తంబళ్లపల్లె నియోజకవర్గంలో వేశామన్నారు. ఇంకా అనేక రోడ్లు టెండర్లు అయిపోయి పనులు జరుగుతున్నాయని,రానున్న రోజుల్లో ఈ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు.హంద్రీ-నీవా పూర్తి చేసి మన ప్రాంతానికి నీరు అందిస్తామని తెలిపామని,ఇప్పటికే అందుకు టెండర్లు పూర్తయ్యాయని, త్వరలో పనులు పూర్తి చేస్తామని తెలిపారు. మన ప్రాంతంలో పరిశ్రమలు పెద్దఎత్తున తీసుకొచ్చేందుకు చర్యలు చేపడతామని మీ ఆశీర్వాదం కావాలని కోరారు. ప్రతిపక్షాలు అందరూ కలిసి సిఎం జగన్‌పై యుద్ధం చేస్తున్నారని, వై.ఎస్.జగన్ ముఖ్యమంత్రిగా ఉంటేనే మనకు పథకాలు అందుతాయని, ఆయనకు మరోసారి మనమంతా అండగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. కిరణ్‌కుమార్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండి కనీసం ఒక బోరు అయినా వేశాడా, కరోనా సమయంలో సొంత ఊరిని కూడా పట్టించుకోలేదని విమర్శించారు.పదేళ్లు హైదారాబాదులో ఉండి, ఎన్నికల కోసం ఇక్కడికి వచ్చాడని అలాంటి వ్యక్తికి ప్రజలందరూ ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని కోరారు.

భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం : ఎస్‌పి

ప్రజాశక్తి - మైదుకూరు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళ వారం మైదుకూరులో పర్యటించనున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఎస్‌పి సిద్ధార్థ్‌కౌశల్ పోలీస్ అధికారులను ఆదేశించారు. మైదు కూరులో ముఖ్యమంత్రి నిర్వహించనున్న సభాస్థలిని సోమ వారం ఆయన పరిశీలించారు. నాలుగు రోడ్ల కూడలి, హెలి ప్యాడ్ వద్ద ఎస్‌పి కాన్వాయ్ రిహార్సల్ నిర్వహించారు. నిరంతరం అప్ర మత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలని అధికారులకు సూచిం చారు. కార్యక్రమంలో మైదుకూరు డిఎస్‌పి టి.వెంకటేశులు, పోలీసు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


హెలిపాడ్ వద్ద సూచనలిస్తున్న ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్

కూటమితోనే గ్రామాల అభివృద్ధి

ప్రజాశక్తి-పుల్లంపేట

టిడిపి కూటమితోనే గ్రామాల అభివృద్ధి చెందుతాయని రైల్వేకోడూరు నియోజకవర్గ టిడిని ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి తనయుడు ముక్కా సాయివికాస్‌రెడ్డి పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం అప్పయ్యరాజుపేట, అనంతంపల్లి గ్రామాలు మీదుగా ఎన్నికల ప్రచారంలో చేపట్టారు. జనసేన నాయకులు పసుపులేటి వెంకటరమణ, టిడిపి నాయకులుచంద్రశేఖర్‌నాయుడు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ఎన్‌డిఎ కూటమి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో టిడిపి హాయంలో గ్రామాలను అభివృద్ధి చేయడం జరిగిందని వైసిపి ప్రభుత్వం వచ్చి ఐదేళ్లయిన గ్రామాల్లో అభివృద్ధి శూన్యమని అన్నారు. గ్రామాల అభివృద్ధి టిడిపి తోనే సాధ్యమని తెలపారు. రైల్వే కోడూరు కూటమి అభ్యర్థిగా అరవ శ్రీధర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆర్.సుధాకర్‌నాయుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్రయ్యనాయుడు, అనితదీప్తి, ముహతాస్ బేగం, జకేరియా, దాసరి వాణి శంకర్, కొండేటి రాయుడు, చంగయ్య పాల్గొన్నారు.


ఎన్నికల ప్రచారంలో టిడిపి, జనసేన నాయకులు



మాట్లాడుతున్న శ్రీనివాసులు

జిల్లాలో వాటర్ ఎమర్జెన్సీ ప్రకటించాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

అన్నమయ్య జిల్లాలో తీవ్రమౌతున్న నీటి ఎద్దడిని నివారించి, జిల్లా దాహార్తి తీర్చాలంటే జిల్లాలో వాటర్ ఎమర్జెన్సీ ప్రకటించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం కార్యాలయం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లాలో అధికారులు పది రోజులకు, రెండు వారాలకు ఒకసారి పది బిందెల నీళ్ళు కూడా సరఫరా చేయలేని దుస్థితిలో ఉన్నారని అన్నారు. ప్రజల దాహార్తి తీరడానికి అనుగుణంగా వర్షాలు రానందున భూగర్భ జలాలు అడుగంటుతున్న నేపథ్యంలో జిల్లాలో వెంటనే వాటర్ ఎమర్జెన్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. సమస్య రాకుండా చూడాల్సిన మున్సిపల్, పంచాయతీ రాజ్, ఇరిగేషన్ అధికారులే ప్రయివేట్ నీటి వ్యాపారులతో కుమ్మక్కై కృత్రిమ నీటి కొరత సృష్టిస్తున్నారని ఆరోపించారు. జిల్లాలో ఉన్న తాగునీటి వనరులు అన్నింటినీ ప్రభుత్వం అధీనంలోకి తీసుకోవాలని, నీటి వ్యాపారం చేస్తున్న ప్రయివేట్ బోర్లు స్వాధీనం చేసుకోవాలని సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి వారం రోజుల్లో తాగునీటి సమస్య పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో అన్ని సంఘాలు, పార్టీలు కలుపుకుని ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని హెచ్చరించారు.

మిట్స్ అధ్యాపకుడికి డాక్టరేట్ ప్రదానం

ప్రజాశక్తి-మదనపల్లి


ప్రొపెసర్ సాయికుమార్

మదనపల్లె సమీపంలోని మిట్స్ ఇంజి నీరింగ్ కళాశాలలో కమ్యూనికే షన్ ఇంజి నీరింగ్ విభాగం లో అసిస్టెంట్ ప్రొపెసర్‌గా పని చేస్తు న్న వి.సాయికుమార్‌కు కర్నూలు లోని రాయలసీమ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టాను పొందినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. కంప్యూటర్ విషణ్ టెక్నిక్స్ ఫర్ ఫేస్ రెకగ్నిషన్ ఫ్రొం అనా జీలైఫ్ వీడియో స్ట్రీమ్ యూసింగ్ ఆర్టిఫిషల్ నూరల్ నెట్వర్క్స్ అనే అంశంపై చేసిన పరి శోధనలకు గాను డాక్టరేట్‌ను ప్రదానం చేసిన ట్లుగా తెలిపారు. వి. సాయికుమార్‌ను కళా శాల కర స్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్‌చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ ఎస్.రాజశేఖరన్, అధ్యాపకులు, విద్యా ర్థులు అభినందనలు తెలిపారు.